Email:prajamantalu@gmail.com

www.prajamantalu.com

# ప్రజా మంటలు

సంపుటి : 4 సంచిక : 104

పేజీలు - 8 వెల - రూ 5 : 00

తెలంగాణ జాతీయ దినపత్రిక

ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు



## జగిత్యాల పర్యటనతో పార్టీ కార్యకర్తల్లో జోష్



3లో..

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

రెండు దశాబ్దాల

# నిర్మల్‌వాసుల కల సాకారం

- శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించిన మంత్రి కెటిఆర్
- నీటిని విడుదల చేసి రైతులకు అంకితం
- పథకం ప్రారంభం కావటంతో రైతుల్లో సంతోషం
- మంత్రి కేటీఆర్



నిర్మల్, అక్టోబర్4 : రెండు దశాబ్దాల నిర్మల్‌వాసుల కల సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో సాకారమైంది. దిలావర్‌పూర్ మండలంలోని గుండంపెల్లి వద్ద నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్యాకేజీ నంబర్ -27 ( శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఎత్తిపోతల పథకం)ను మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. స్థానిక మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ ఎత్తిపోతల పథకానికి స్విచ్ ఆన్ చేసి కాలువలకు నీటిని విడుదల చేసి రైతులకు అంకితం ఇచ్చారు. శ్రీ లక్ష్మీ నర్సింహస్వామి ఎత్తిపోతల పథకాన్ని రూ.714 కోట్లతో నిర్మించారు. ఈ పథకం ద్వారా నిర్మల్ నియోజకవర్గంలోని దిలావర్‌పూర్, నర్సాపూర్ (జి), కుంటాల, సారంగాపూర్, నిర్మల్, లక్ష్మణచాంద, మామడ, సోన్ మండలాల్లోని 99 గ్రామాల పరిధిలో గల చెరువులు, కుంటలకు నీరందించే అవకాశం కలిగింది. 20 ఏండ్లుగా ఒకే పంటకు పరిమితమైన భూముల్లో ఇక మూడు పంటలు రానుండగా, అన్నదాతల సంతోషానికి అవధుల్లేకుండా పోతున్నాయి. ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు చేసి, నిర్మల్ నియోజకవర్గ రైతులకు సాగు నీరందేలా చేసిన సీఎం కేసీఆర్‌కు రైతన్నలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. ప్యాకేజీ 27 పనులను మూడు యూనిట్లుగా విభజించి పనులను పూర్తి చేశారు. మొదటి యూనిట్ కింద 32 వేల ఆయకట్టును నిర్ధేశించారు. ఇందులో భాగంగా దిలావర్‌పూర్ గ్రామ శివారులో సిస్టర్న్ నిర్మాణాన్ని పూర్తి చేశారు. దీని ద్వారా లెఫ్ట్ మెయిన్ కెనాల్, రైట్ మెయిన్ కెనాల్‌లోకి సాగు నీటిని ఎత్తి పోయనున్నారు. యూనిట్-1 కింద ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్‌లో గుండంపెల్లి వద్ద ఇప్పటికే పంప్‌హౌస్ నిర్మాణం పూర్తయింది. ఇక్కడ 6.70 కిలోమీటర్ల పొడువుతో అప్రోచ్ చానల్‌ను నిర్మించారు. లెఫ్ట్ మెయిన్ కెనాల్ పొడువు 29.50 కిలో మీటర్లు కాగా, ఈ కాలువ ద్వారా నీటి సరఫరా సామర్థ్యం 140 క్యూసెక్కులు ఉంటుందని అధికారులు చెబుతున్నారు. అలాగే రైట్ మెయిన్ కెనాల్ పొడువు 13.50 కిలోమీటర్లు కాగా, నీటి సరఫరా సామర్థ్యం 100 క్యూసెక్కులుగా ఉంది. ఇదిలా ఉంటే రెండో యూనిట్ కింద 5 వేల ఎకరాల ఆయకట్టును నిర్ధేశించారు. దీనికోసం దిలావర్‌పూర్ గ్రామ శివారులో మొదటి పంప్‌హౌస్ డెలివరీ సిస్టర్న్ వద్ద రెండో పంప్‌హౌస్‌ను నిర్మించారు. ఇక్కడి నుంచి పంపింగ్ ద్వారా నీటిని ఎత్తి పోయనున్నారు. దీని పరిధిలో లెఫ్ట్ కెనాల్ పొడువు 7.50 కిలోమీటర్లు కాగా, రైట్ కెనాల్ పొడువు 3.75కిలోమీటర్లుగా ఉంది. ఆయా కెనాల్స్ నీటి సరఫరా సామర్థ్యం 20 క్యూసెక్కులుగా ఉంది. అలాగే.. 3వ యూనిట్ కింద 13 వేల ఆయకట్టును నిర్ధేశించారు. సోన్ మండలంలోని కడ్తాల్ గ్రామం వద్ద మూడో పంప్‌హౌస్ నిర్మాణంలో ఉంది. ఈ పంప్‌హౌజ్‌లోని రెండు పం పుల ద్వారా సరస్వతీ కెనాల్‌లో నుంచి నీటిని ఎత్తి పోయాలని ప్రతిపాదించారు. దీనికింద 17.50 కిలోమీటర్ల మేర లెఫ్ట్ కెనాల్, 1.90 కిలోమీటర్ల మేర రైట్ కెనాల్‌ల నిర్మాణం పనులు కొనసాగుతున్నాయి

## ప్రభుత్వ ఆసుపత్రుల్లో మోగుతున్న

# మరణ మృదంగం



- 24 గంటల్లోనే 14 మంది మృతి

మహారాష్ట్ర,అక్టోబర్ : మహారాష్ట్రలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మరణ మృదంగం కొనసాగుతోంది. వివిధ కారణాలతో రోగులు వరుసగా ప్రాణాలు కోల్పోతున్నారు. మొన్న నాందేడ్ ఆసుపత్రిలో 31 మంది రోగులు ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత శంభాజీనగర్‌లోని జీఎంసీహెచ్‌లోనూ పలువురు రోగులు మృత్యువాతపడ్డారు. తాజాగా రాష్ట్రంలోని మరో రెండు ఆసుపత్రుల్లోనూ అదే పరిస్థితి నెలకొంది. నాగ్‌పూర్ ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రిలో 24 గంటల వ్యవధిలో 14 మంది మరణించినట్లు ఆసుపత్రి అధికారులు బుధవారం వెల్లడించారు. ఆసుపత్రిలో 1900 పడకల సామర్థ్యం ఉందని, రోజూ సగటున 10 నుంచి 20 మంది రోగులు మరణిస్తున్నారని జీఎమ్‌సీహెచ్ డీన్ డాక్టర్ రాజ్ గజ్భియే తెలిపారు. అదేవిధంగా, నగరంలోని ఇందిరా గాంధీ ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రిలో 24 గంటల్లో తొమ్మిది మరణాలు సంభవించినట్లు ఆసుపత్రి సీనియర్ వైద్యులు తెలిపారు. ఈ ఆసుపత్రిలో 800 పడకల సామర్థ్యం కలిగి ఉందని, ప్రతిరోజూ సగటున ఆరుగురు రోగుల మరణిస్తున్నట్లు వివరించారు. కాగా, ఆ రెండు ఆసుపత్రుల్లో కలిసి 24 గంటల వ్యవధిలో మొత్తం 23 మరణాలు నమోదయ్యాయి. కొద్దిరోజుల క్రితం థాణే ఆసుపత్రిలో 36 గంటల్లో 22 మంది రోగులు మరణించిన ఘటన మరవకముందే.. మొన్న నాందేడ్ ( ఔజీనిటవట)లో అలాంటిదే మరో ఘటన చోటు చేసుకున్న విషయం తెలిసిందే. నాందేడ్ ప్రభుత్వ ఆసుపత్రిలో 48 గంటల వ్యవధిలో ఏకంగా 31 మంది ప్రాణాలు కోల్పోయారు. చనిపోయినవారిలో 12 మంది నవజాత శిశువులు ఉండటం అందర్నీ కలిచి వేసింది. ఆ తర్వాత ఛత్రపతి శంభాజీనగర్‌లోని జీఎంసీహెచ్‌లో 24 గంటల్లో 18 మరణాలు నమోదయ్యాయని ఓ అధికారి తెలిపారు. మొత్తంగా రాష్ట్రంలోని పలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మూడురోజుల వ్యవధిలోనే వివిధ కారణాలతో 72 మంది ప్రాణాలు కోల్పోయారు. కాగా, ఆసుపత్రుల్లోరోగుల వరుస మరణాలపై ప్రతిపక్షాలు మండిపడుతున్నాయి. ప్రభుత్వ దవాఖానాల్లో వసతులలేమి, సిబ్బంది కొరతే ఈ మరణాలకు కారణమని బాధిత కుటుంబాలు, ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఈ మరణాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలంటూ విమర్శిస్తున్నారు.

## ప్రతిపక్షాలు అదిరిపోయేలా

# బిఆర్ఎస్ మెనిఫెస్టో

- కోస్గితో 50 పడకల ఆసుపత్రిని ప్రారంభించిన మంత్రి హరీశ్
- మంచినీటి కష్టాలు తీర్చిన నాయకుడు సిఎం కెసిఆర్



కొడంగల్,అక్టోబర్4 : త్వరలోనే బీఆర్ఎస్ మేనిఫెస్టోను సీఎం కేసీఆర్ విడుదల చేస్తారని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మేనిఫెస్టోలో మహిళలకు శుభవార్త వినిపిస్తాం అని ఆయన పేర్కొన్నారు. కోస్గిలో 50 పడకల ఆస్పత్రిని మంత్రి పట్నం మహేందర్ రెడ్డితో కలిసి మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి హరీశ్‌రావు పాల్గొని ప్రసంగించారు. మహిళల కోసం సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలు అమలు చేశారని మంత్రి తెలిపారు. కల్యాణ లక్ష్మి, కేసీఆర్ కిట్టు, న్యూట్రిషన్ కిట్, గృహలక్ష్మి ఇలా అనేక పథకాలు అమలు చేశారని గుర్తు చేశారు. త్వరలో బీఆర్ఎస్ మేనిఫెస్టో వస్తుంది. మహిళలను మరింత బలోపేతం చేసే విధంగా ఉంటుంది. మహిళను ఆర్థికంగా బలోపేతం చేసే అంశాలు మేనిఫెస్టోలో ఉంటాయి. త్వరలో శుభవార్త వింటారని మంత్రి స్పష్టం చేశారు. కోస్గి, కొడంగల్‌లో ఒకప్పుడు మంచి నీటి కష్టాలుండేవి.. మూడొద్దులకు ఒకసారి నీళ్లు వచ్చేవని హరీశ్‌రావు గుర్తు చేశారు. ట్యాంకర్ల వెంట నీళ్ల కోసం పరుగెత్తేవారు. గతంలో బోరింగ్‌లు కొట్టి, నీల్లు మోసి ఇబ్బంది పడ్డారు. ఇప్పుడు ఇంటింటికీ నల్లా పెట్టి నీళ్లు అందిస్తున్నాం. కొడంగల్ ఆడబిడ్డల కష్టాలు తీర్చారు సీఎం కేసీఆర్. రేవంత్ రెడ్డి గెలిచి ఉంటే మరో 10 ఏండ్లు అయినా మంచినీళ్లు రాకపోయేవి. మీ పక్కనే కర్ణాటక ఉంది. అక్కడ కల్యాణ లక్ష్మి ఉందా. 12 లక్షల పెళ్లిళ్లకు రూ. 11 వేల కోట్లు ఇచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వం అని మంత్రి స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో నేను రాను బిడ్డో సర్కార్ దవాఖానాకు అనేటోళ్లు. ఇప్పుడు కేసీఆర్ నాయకత్వంలో పోదాం పదా బిడ్డ సర్కార్ దవాఖానాకు అనే అంత గొప్పగా ఆస్పత్రులను అభివృద్ధి చేశాం. పైసా ఖర్చు లేకుండా కాన్పు చేసి కేసీఆర్ కిట్ అందిస్తున్నాం. కాంగ్రెస్ గవర్నమెంట్ ఈ పని చేసిందా? అని హరీశ్‌రావు ప్రశ్నించారు.

# ప్రచారంలో ఆ ఇద్దరే దూకుడు





- కెటిఆర్,హరీష్‌ల ప్రచారంలో విమర్శలు
- బిజెపి, కాంగ్రెస్‌లు లక్ష్యంగా ఎత్తిపొడుపులు

హైదరాబాద్,అక్టోబర్4 : తెలంగాణలో బిఆర్ఎస్ దూకుడు పెంచింది. ముఖ్యంగా మంత్రులు కెటిఆర్,హరీష్ రావులు చెరోవైపు నరుక్కుంటూ వస్తున్నారు. వీరిద్దరు మాత్రమే స్టార్ కాంపెయినర్లలా జిల్లాలు చుడుతున్నారు. బిజెపి, కాంగ్రెస్ విధానాలను తూర్పారా పడుతున్నారు. వీరు ఆయా జిల్లాల్లో నిర్వహించిన సమావేశాలు, పర్యటనలు గులాబీ శ్రేణుల్లో జోష్‌ను నింపింది. ఇప్పటికే పలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్, మంత్రి కేటీఆర్ పర్యటించారు. అడుగడునా అభివృద్ధి పనులు, శంఖుస్థాపనలు, సం క్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తూ మంత్రి కేటీఆర్ హుషారుగా పర్యటన చేశారు. మంత్రి కేటీఆర్ పర్యటన, నిర్వహించిన పబ్లిక్ మీటింగ్‌లు పార్టీ శ్రే ణులతో పాటు ప్రజల్లో హుషారును నింపింది. కోట్ల నిధుల అభివృద్ధి పనులకు మంత్రి కేటీఆర్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఇకపోతే మంత్రి కేటీఆర్ ఎక్కడకు వెళ్లినా పర్యటనకు ఎలాంటి ఆటంకం కలగకుండా అవసరమైన ప్రాంతాల్లో పోలీసులు బందోబస్తు చర్యలు చేపడుతున్నారు. కేటీఆర్ పర్యటన ముగిసే వరకు ట్రాఫిక్ ఆంక్షలు కొనసాగుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ మోసాలకు ప్రజలు గురికా వద్దన్నారు. దశాబ్దాల కాలం పాటు కాంగ్రెస్ చేసిన మోసాలను ప్రజలు గుర్తు చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రకటించే ఆరు గ్యారెంటీలకు ఆగమైదామా లేక అభివృద్ధి గురించి ఆలోచిద్దామా ప్రజలు తేల్చుకోవాలని అన్నారు. నమో నమో అంటే నమ్మించి మోసం చేయడమే బీజేపీ పనిగా పెట్టుకుందని విమర్శించారు. జన్‌ధన్ ఖాతాలో 15 లక్షలు నగదు జమ, 2 కోట్ల ఉద్యోగాలు ఎక్కడ ఉన్నాయో ప్రధాని నరేంద్ర మోదీ చెప్పాలన్నారు. ఈ ప్రాంతంలో గుండు, అరగుండు గురించి తాను చెప్పేదేమి లేదని, రాబోవు ఎన్నికల్లో వారికి అర సున్న ఓటు వేస్తే చాలని ఆయన చమత్కరించారు.

# హ్యాట్రిక్ సీఎం మన కేసీఆరే..



- ఎవరెన్ని జిమ్మిక్కులు, ట్రిక్కులు చేసినా ఆగదు
- అందులో ఎవరికి అనుమానం లేదు
- మోడీది పూటకో మాట.. రాష్ట్రానికో మాట
- రాష్ట్రంలో బీజేపీ లేచేది లేదు.. కాంగ్రెస్? గెలిచేది లేదు
- మాటలు చెప్పే సర్కార్? కావాలా.. చేతల సర్కార్? కావాలా?
- కొడంగల్ నియోజకవర్గానికి కృష్ణా జలాలు తీసుకొస్తాం
- రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు

## ప్రజానాడి



# కేసీఆర్ పూర్తిగా బయటపడింది

- కేసీఆర్ రెండు నాలుకల ధోరణికి మోదీ మాటలే నిదర్శనం
- ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నేతలు విమర్శలు
- హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్



హైదరాబాద్,అక్టోబర్4 : నిజామాబాద్ ప్రజా గర్జన సభలో ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యల అనంతరం బీజేపీ, బీఆర్ ఎస్ నేతల మధ్య మాటల యుద్ధం మరింత ముదిరింది. ఇరు పార్టీలకు చెందిన అందరూ నేతలు దీనిపై స్పంది స్తున్నారు. తాజాగా మంత్రి కేటీఆర్ ఎక్స్ వేదికగా చేసిన కామెంట్లకు హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కౌంటర్ ఇచ్చారు. హైదరాబాద్ బీజేపీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. మోదీపై విమర్శలు కేసీఆర్ రెండు నాలుకల ధోరణికి నిదర్శనం అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నైజం ఇప్పుడు పూర్తిగా బయటపడిందని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో ఓటమి భయంతోనే బీఆర్ఎస్ నేతలు ఇలా మాట్లాడుతున్నారని విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో కేసీఆర్ గజకర్ణ, గోకర్ణ విద్యలు ప్రదర్శిస్తున్నారని ఎద్దేవా చేశారు. మిషన్ భగీరథ ప్రారంభానికి వచ్చిన మోదీనీ ఆనాడు కేసీఆర్ పొగిడారని తెలిపారు. పన్ను ఆదాయంతో రాష్ట్రాల వాటా పెంచారని మోదీని కేసీఆర్ పొగిడినట్లు గుర్తు చేశారు. కేసీఆర్ ఏ విషయాన్నైనా ప్రజలను నమ్మించే నైపుణ్యవంతుడని ఎద్దేవా చేశారు.

# బీఆర్ఎస్, బీజేపీ అవిభక్త కవలలు..

- వారిది ఫెవికాల్ బంధం
- బీఆర్ఎస్, బీజేపీ పొత్తు కుదుర్చుకున్నారు
- మోదీ వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి విమర్శలు



హైదరాబాద్,అక్టోబర్4 : బీఆర్ఎస్‌పై ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలపై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి స్పందించారు. తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ బీజేపీ పొత్తును కుదుర్చుకున్నాయని ఆరోపించారు. వారి మధ్య ఉన్న రహస్య స్నేహబంధం మోదీ మాటల్లో తెలిసిందంటూ విమర్శించారు. గాంధీభవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన రాష్ట్రంలో బీఆర్ఎస్, బీజేపీ పొత్తు కుదిరించుకున్నాయని ఆరోపించారు. నిజామాబాద్‌లో మోదీ మాటల్లో తెలిసింది బీఆర్ఎస్ బీజేపీకి ఉన్న సంబంధం అని వారి వ్యాఖ్యలను గుర్తు చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని మార్చాలని కేసీఆర్ మోదీని కోరారంటూ ఆరోపించారు. కర్ణాటక కాంగ్రెస్‌కు కేసీఆర్ డబ్బు పంపించారని మోదీ ఆరోపించారని..

# మీరు సంపాదించింది మొత్తం ఖర్చు పెట్టిస్తా

## ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్,అక్టోబర్4: చంద్రబాబుని అరెస్ట్ చేస్తే ఇక్కడ ర్యాలీ చేయొద్దు అని అంటున్నారని మండిపడ్డారు ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు. మీరు మాత్రం కార్లతో ర్యాలీగా పక్క రాష్ట్రాలకి వెళ్లొచ్చా అని ఆయన ప్రశ్నించారు. మీ పార్టీకో న్యాయం.. మాకో న్యాయమా.. అని ఆయన అన్నారు. మీ పార్టీలో ఉంటే కేసులు ఉండవు పార్టీ మారితే తెల్లారే కేసులు పెడుతారని, ఇన్ని రోజులు మీరు సంపాదించింది మొత్తం ఖర్చు పెట్టిస్తానన్నారు మైనంపల్లి. మైనంపల్లి అనేటోడు భయపడి పారిపోయేటోడు కాదని, కొందరు నాయకులు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. డబ్బుల సంచులతో హైదరాబాద్ నుంచి వస్తున్నానని చెబుతున్నారని, మాతో ఎవ్వరు తిరిగిన దళిత బంధు, రైతు బంధు ఇవ్వమని భయపెడుతున్నారన్నారు. తెలంగాణలో కొన్ని నియోజకవర్గాలు అమెరికాలాగా ఉన్నాయి..మిగతా నియోజకవర్గాలు ఎందుకు లేవని, మెదక్, దుబ్బాక, నర్సాపూర్ నియోజకవర్గాలు ఎందుకు అభివృద్ధి చెందట్లేదన్నారు. పార్టీ మారగనే నాపై కక్ష కట్టారు ప్రతి పనిలో 30 శాతం కమిషన్ తీసుకుంటున్నారని, ఆర్టీసీని విలీనం చేసింది ఆర్టీసీ విలువైన భూములు అమ్ముకోవడానికే అని ఆయన అన్నారు.

## బిజెపి తీరుపై కెటిఆర్ మండిపాటు



హైదరాబాద్,అక్టోబర్4 : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బీఆర్ఎస్ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోలేదని.. ఆ అవసరం కూడా లేదని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ మేరకు ట్విట్టర్ (ఎక్స్) ద్వారా బీఆర్ఎస్‌పై మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. బీఆర్ఎస్‌ను ఓడించేందుకు గతంలో ప్రతిపక్షాలు అన్నీ కలిసి పనిచేశాయని ఆయన గుర్తు చేశారు. బీజేపీ అంటే బిగ్గెస్ట్ ఝూటా పార్టీ అని.. 2018లో ఆ పార్టీ అధ్యక్షుడు కె.లక్ష్మణ్ వచ్చి బీఆర్ఎస్‌కు మద్దతిస్తామని తెలిపారని మంత్రి కేటీఆర్ గుర్తు చేశారు. ఢిల్లీ బాస్‌ల అనుమతి లే కుండానే లక్ష్మణ్ ఈ వ్యాఖ్యలు చేశారా? అని ప్రశ్నించారు. అప్పుడే బీజేపీ చేసిన ఆఫర్‌ను బీఆర్ఎస్ తిరస్కరించిందని స్పష్టం చేశారు.అప్పట్లో కె.లక్ష్మణ్ చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వార్తాకథనాలను కూడా ట్విట్టర్ ద్వారా పోస్టు చేశారు. సెలెక్టివ్ అమ్నేషియాతో బాధపడుతూ.. ఇష్టం వచ్చినట్లు స్టోరీలు అల్లే పొలిటికల్ టూరిస్టులు ఈ విషయాన్ని తెలుసుకోవాలని అన్నారు. 105 స్థానాల్లో డిపాజిట్లు కూడా రాని పార్టీతో పొత్తు పెట్టుకునే అవసరం మాకు లేదన్నారు. జీహెచ్ఎంసీలో బీఆర్ఎస్‌కు సంపూర్ణ మెజారిటీ ఉండగా.. బీజేపీ మద్దతు తీసుకోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. మేం ఫైటర్స్.. చీటర్స్ కాదు అని స్పష్టం చేశారు.

## బిఆర్ఎస్‌లోకి పలువురి నాయకులు చేరిక

### పార్టీలోని ఆహ్వానించిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



వరంగల్,అక్టోబర్4 : బీఆర్ఎస్‌లోలోకి వలసల పర్వం కొనసాగుతూనే ఉంది. తాజాగా రాయపర్తి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు పలువురు మంత్రి ఎర్రబెల్లి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ లో చేరిన వారిలో గ్రామ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మంద రమేష్, ఉపాధ్యక్షుడు బొమ్మిదేవి నరేష్, కార్యదర్శి మంద రాజు, మంద నరేష్, మంద రవి, మంద రామకృష్ణ, మంద శ్రీనివాస్, తాటికాయల బా బు, కందికట్ల లైలా, గుడ్ల రవి, ఎలికట్టే భాస్కర్ తదితరులు ఉన్నారు. అలాగే రాయపర్తి మండలం గ్రామం కాట్రపల్లి ఉపసర్పంచ్ కందుకూరి- రేణుక యకయ్య బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆహ్వా నించారు. పార్టీలో చేరిన వారికి సముచిత గౌరవం ఉంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో కొత్తా, పాతఅనేతేడాలేకుండాఅందరూ బీఆర్ఎస్ విజయానికి కృషి చేయానలి మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను మరోసారి ఆశీర్వదించండి

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

మహబూబాబాద్,అక్టోబర్4 : సీఎం కేసీఆర్‌ది రైతు సంక్షేమ ప్రభుత్వం. గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా రైతుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టి అమలు చేస్తున్నామని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. జిల్లాలోని తొర్రూరు మం డలంలో పలు అభివృద్ధి కార్యక్ర మా లకు శంకుస్థాపనలు, మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. గుర్తూరులో ఆకేరు వాగుపై చెక్ డాం నిర్మాణానికి శంకుస్థాపన, గుర్తూరు ? ఎర్రబెల్లి గూడెం రోడ్డులో బ్రిడ్జి పనులకు శంకుస్థాపన, గ్రామంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ..తాగునీరు, సాగునీరు సమృద్ధిగా అందజేశాం. వాగులు, వంకలపై చెక్ డ్యాములు కట్టి నీటిని వృథా పోకుండా ఆపి భూగర్భ జలాలను పెంచామని పేర్కొన్నారు. రైతు బంధు, రైతు బీమా, మిషన్ కాకతీయ, రుణమాఫీ, రైతు వేదికలు, రైతు కల్లాలు, సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, ప్రతి ఎకరాకు సాగునీరు, సీసీ రోడ్లు, మురుగు నీటి కాలువలు, తారు రోడ్లు, అంతర్గత రోడ్లు, అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదని స్పష్టం చేశారు. మిగతా ప్రభుత్వాలకు, కేసీఆర్ ప్రభుత్వానికి తేడాను విశ్లేషించుకోవాలని సూచించారు. మనకు మేలు చేస్తున్న వారికి అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో పెద్దపులి సంచారం

మంచిర్యాల,అక్టోబర్4 : జిల్లాలోని వేములపల్లి మండలం నిల్వాయిలో పెద్దపులి సంచారం కలకలం రేపుతున్నది. పులి తిరుగుతుండటంతో సమీప గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. కాగా, బుధవారం పులి ఆవు, దూడ మీద దాడి చేసి చంపేసింది. గుర్తించిన గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని పులి పాద ముద్రలను పరిశీలించారు. పులి సంచరిస్తున్న నేపథ్యంలో ప్రజలు, రైతులు జాగ్రత్తగా ఉండాలని, ఒంటరిగా బయటకు వెళ్లొద్దని అధికారులు సూచించారు. వీలైనంత తొందరగా పులిని పట్టుకుంటామని వారు తెలిపారు.

## నల్లగొండలో సస్యశ్యామలం చేస్తాం

నల్లగొండ,అక్టోబర్4 : దేశంలో ఏ రాష్ట్రంలో కూడా చేపట్టని విధంగా అనేక పథకాలు ప్రవేశ పెట్టి అమలు చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది. ఎంతో పారదర్శకంగా డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం చేసి, పేదలకు అందించిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. బుధవారం దేవరకొండలో 544 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్ధిదారులకు అందజేసి, ఇండోర్ స్టేడియాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..సబ్బండ వర్ణాల సంక్షేమ లక్ష్యంగా సీఎం కేసీఆర్ సుపరిపాలన అందిస్తున్నారు. బిడ్డ పుట్టినప్పటి నుంచి పెళ్లి చేసే వరకు ప్రతి బిడ్డను సంరక్షిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ అన్నారు. తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ నాయకత్వంలోనే అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్నదని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ పార్టీలు 60 ఏళ్లు దేశాన్ని పాలించిన సర్వ నాశనం చేశాయని మండిపడ్డారు. దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గెలుపు ఎప్పుడో ఖాయమైంది. నల్లగొండలో ఇంచు భూమి ఖాళీ లేకుండా సస్యశ్యామలం చేసాం. వచ్చే ఎన్నికల్లో 12 స్థానాలను మళ్లీ బీఆర్ఎస్ గెల్చుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యే రవీంద్ర కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ నీచ రాజకీయాలు

### సిఎం కెసిఆర్ మాట అంటే ఊరుకునేది లేదు : కడియం శ్రీహరి

జనగామ,అక్టోబర్4 : నిజామాబాద్ సభలో ప్రధాని మోదీ నీచ స్థాయికి దిగజారి మాట్లాడారు. తెలంగాణకు నిధులు కేటాయిస్తారని ఆశపడ్డాం. దానికి భిన్నం తెలంగాణ సమాజాన్ని అగౌరపరిచేలా.. కేసీఆర్‌ను అవమాన పరిచేలా.. మాట్లాడడం జుగుప్సకరమని ఎమ్మెల్సీ కడియం శ్రీహరి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎంలు, ప్రధానితో ఎన్నో విషయాలు చర్చిస్తారు. వాటిని రాజకీయాలకు వాడుకోవడం సిగ్గు చేటన్నారు. ప్రజాస్వామ్యవాదయకు తీవ్రంగా ఖండించాలి.కేటీఆర్ సీఎం కావడానికి మోదీ ఆశీర్వాదం అవసరంలేదు. నిన్ను అడిగేవాడు ఎవరు లేరన్నారు. కేటీఆర్‌ను సీఎం చేయాలంటే ప్రజలు అనుకుంటే అడ్డుకోవడం నీ అయ్య నుంచి కూడా కాదని ఘాటుగా విమర్శించారు. దీన్ని బట్టే ఆయన జ్ఞానం ఏందో తెలుస్తున్నదని ఎద్దేవా చేశారు. మోదీ తెలంగాణ రాష్ట ఏర్పాటుపై కూడా మొదటి నుంచి పరిచేలా మాట్లాడుతున్నారు. మోదీకి సిగ్గుంటే.. మనిషి వైతే విభజన హామీలను తొక్కి పట్టి వాటిని తొమ్మిదేళ్లుగా ఎందుకు నెరవేర్చలేదని మండిపడ్డారు. తెలంగాణ అభివృద్ధి లో నీ భాగస్వామ్యం ఏది? కాజీపేట కోచర్ ఫ్యాక్టరీ సర్వే కనీసం చేయించావా..అని నిలదీశారు. కాళేశ్వరానికి జాతీయ హోదా ఎందుకు ఇవ్వలేదన్నారు. బీజేపీ వాళ్లకు ఓట్లు అడిగే నైతికత లేదన్నారు. అడుగడుగునా తెలంగాణను అవమనిస్తున్నారు. ఇలాంటి పార్టీ తెలంగాణకు అవసరమా అనేది ప్రజలు ఆలోచించాలన్నారు. దళిత, మైనారిటీ వ్యతిరేక, తెలంగాణ, రైతాంగ వ్యతిరేక బీజేపీని తెలంగాణ ప్రజలు తరిమికొట్టాలని పిలుపునిచ్చారు.

# జగిత్యాల పర్యటనతో పార్టీ కార్యకర్తల్లో జోష్

### శ్రేణులను ఉత్తేజ పరిచేలా కెటిఆర్ ప్రసంగం



జగిత్యాల,అక్టోబర్4 : జగిత్యాల పర్యటనతో కెటిఆర్ కార్యకర్తల్లో జోష్ నింపారు.సంజయ్ కుమార్ ఎమ్మెల్యేగా సమర్థవంతమైన పాలనను అందించారన్నారు. ఒక్క సారి ఎమ్మెల్యేగా గెలిపిస్తేనే తిరుగులేని అభివృద్ధి చేసిన సంజయ్ కుమార్‌ను మరోమారు గెలిపిస్తే ఎంత అభివృద్ధి జరుగుతుందో ఊహించలేమన్నారు. జగిత్యాల నియోజకవర్గానికి మంత్రి కేటీఆర్ పలు వరాలు ప్రకటించారు. జగిత్యాల పట్టణంలో ఒక్కరైతుకు గానీ, నిరుపేదకు గానీ ఎలాంటి నష్టం జరగకుండా మాస్టర్ ఎ÷-లాన్ అమలుకు కృషి చేస్తామని ప్రకటించారు. జగి త్యాల ప్రాంతంలో మామిడి రైతులు ఎక్కువగా ఉన్నారని, మామిడి మార్కె ట్ అభివృద్ధికి, మామిడి ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నానన్నారు. వరి రైతులను ఆదుకోవడానికి ప్రత్యేక దృష్టి సారిస్తామ న్నారు. జగిత్యాలలో ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు 70 వేలకు పైగా మెజా ర్టీ అందించి అసెంబ్లీకి పంపాలని, అభివృద్ధి బాధ్యత తాను తీసుకుంటానని మంత్రి కేటీఆర్ ప్రజలకు హామీనిచ్చారు. జగిత్యాల పట్టణంలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి అవసరమైన సహకారాలను అందిస్తానన్నారు. ధర్మపురి పట్టణంలోని పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి, బహిరంగ సభలో ప్రసంగించేందుకు మంత్రి కేటీఆర్ మంగళవారం హాజరయ్యారు. దర్మపురి పట్టణాభివృద్ధి కోసం రూ 25 కోట్లు నిధులు ఆయన మంజూరు చేశారు. ఈ సందర్భంగా మొదట ఆయన రూ 8.50 కోట్లు నిధులచే నిర్మించిన 50 పడకల మాతా శిశు సంరక్షణ ఆసుప త్రి భవనాన్ని హోంమంత్రి మహమూద్‌అలీ, సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈ శ్వర్‌చే కలిసి ఆయన ప్రారంభించారు. అనంతరం వివేకానంద చౌక్ వ ద్ద రూ రూ 247.86 కోట్లు నిధులచే చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను సూచించే పైలాన్‌ను ఆవిష్కరించారు. అభివృద్ధి గురించి ప్రస్తావిస్తూ సీఎం కేసీఆర్‌కు నమ్మిన వ్యక్తి కొప్పుల ఈ శ్వర్ అంటూ ఆయన కొనియాడారు. అడిగితే కాదనేది లే దని సీఎం కేసీ ఆర్ ప్రత్యేక దృష్టి సారించి ధర్మపురి మున్సిపాలిటీగా ఏర్పా టు చేసి అభి వృద్ధి కోసం కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేసి పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దినట్లు ఆయన తెలిపారు. ఇథనాల్ ఫ్యాక్టరీ రద్దయితే అడిగిన 24 గంటల్లో వ్యవసాయ కళాశాల మంజూరు చేసామన్నారు. ధర్మపురి గోదావరి నదీ తీరాన కరకట్టల నిర్మాణం, ఒక ఐటీఐ కళాశాల, సబ్ ట్రెజరరీ ఆఫీస్ ఏర్పాటు కోసం సీఎం కేసీఆర్ దృష్టికి తీసుక వెళ్లి వెంటనే మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. రాబోవు ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీని గోదావరి నదిలో ముంచి వేసి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తే గజ్వేల్ తరహాలో అభివృద్ధి జరుగుతుందన్నారు. మంత్రి సుమారు 1500 కోట్లు పైగా నిధులతో ధర్మపురి నియో జకవర్గ పరిధిలో అనేక అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. ధర్మపురి పట్టణాన్ని మున్సిపాలిటీగా ఏర్పాటు చేసి, అభివృద్ధి కోసం వందల కోట్లు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ పాలన దేశానికే ఆద ర్శంగా నిలిచిందన్నారు. అంతకు ముందు లబ్దిదారులకు గృహలక్ష్మి, బీసీ బంధు, దళితబంధు మంజూరు పత్రాలు, స్కూటీలను మంత్రి కేటీఆర్ పంపిణీ చేశారు. ఆసియా స్థాయి క్రీడల్లో రాణించి 7 ఈవెంట్స్‌లో కాంస్య పత కాలు సాధించిన అగసార నందిని అనే సోషల్ వెల్ఫేర్ కళాశాలకు చెంది న విద్యార్థిని మంత్రి శాలువా కప్పి సన్మానం చేసి రూ 5 లక్షల చెక్కును అందించారు.

## వెంటిలేటర్‌పై ఉన్న బిజెపి కాపాడుకోవటానికి విశ్వ ప్రయత్నాలు

### : గుత్తా సుఖేందర్‌రెడ్డి



హైదరాబాద్,అక్టోబర్4 : కేటీఆర్‌ను ముఖ్యమంత్రి చేయాలంటే ప్రధాని మోదీ ఆశీర్వాదం అక్కర్లేదని తెలంగాణ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. కేటీఆర్ ఉన్నత చదువులు చదివిన గొప్ప విజన్ ఉన్న నాయకుడు అని .. ప్రజల్లో గొప్ప అభిమానాన్ని సంపాదించుకున్న నాయకుడు అని కొనియాడారు. కేటీఆర్ భవిష్యత్తులో తప్పకుండా ముఖ్యమంత్రి అవుతారని.. అందులో ఎవరికీ సందేహం లేదని వ్యాఖ్యానించారు. వారసత్వ రాజకీయాలకు అంకురార్పణ చేసిందే బీజేపీ పార్టీ అని గుత్తా సుఖేందర్ రెడ్డి ఆరోపించారు. బీజేపీ నేతలు కుటుంబ పాలనపై మాట్లాడటం చాలా బాధాకరమని అన్నారు. వెంటిలేటర్‌పై ఉన్న బీజేపీని కాపాడుకోవడానికే కేసీఆర్, ఆయన కుటుంబసభ్యులపై ప్రధాని మోదీ ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్‌పై మాట్లాడే అర్హత ప్రధాని మోదీకి అస్సలు లేదన్నారు. ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు. ప్రధాని మోదీ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు. నిజామాబాద్ సభలో నరేంద్ర మోదీ చేసిన వ్యాఖ్యలు ప్రధానమంత్రి స్థాయిని దిగజార్చేవిధంగా ఉన్నాయని గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. ప్రధాని హోదాలో ఉండి.. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిపై, ఆయన కుటుంబసభ్యులపై అసత్య ఆరోపణలు చేయడం సిగ్గుచేటు అని అభిప్రాయపడ్డారు. గత తొమ్మిదేండ్లలో రాష్ట్రానికి ఒక్క పైసా ఇవ్వని ప్రధానికి తెలంగాణ గడ్డపై మాట్లాడే అర్హత లేదని విమర్శించారు. విభజన హామీలను తుంగలో తొక్కిన ఘనుడు మోదీ అని.. పార్లమెంటు లోపల, బయట తెలంగాణ రాష్ట్రాన్ని ఆయన అవహేళన చేస్తూ మాట్లాడారని గుర్తు చేశారు. అవినీతిపరులు తన పక్కన కూర్చోవడానికి భయపడతారని మోదీ అనడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఈడీ, సీబీఐ ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని బీజేపీ తమ పార్టీలో ఎందుకు చేర్చుకుంటుందని ప్రశ్నించారు. మేం అవినీతి చేస్తే.. మాపై ఎందుకు విచారణ జరిపించలేదని నిలదీశారు. కేవలం రాజకీయ లబ్ది కోసమే తప్పుడు ఆరోపణలు చేయడం సబబు కాదని హితవు పలికారు. ప్రధాని మోదీ ఒక నియంతలా ఆలోచిస్తున్నారని.. ప్రధాని స్థాయి వ్యక్తి కక్షపూరితంగా వ్యవహరించడం కరెక్ట్ కాదని అన్నారు.

## బిజెపి అబద్ధానికి పర్యాయపదం

హైదరాబాద్,అక్టోబర్4 : బీజేపీ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అబద్ధం అనే పదానికి పర్యాయపదాలని మరోమారు స్పష్టమైందని తెలంగాణ రెడ్కో చైర్మన్ వై.సతీష్ రెడ్డి అన్నారు. ఎన్నికల కోసం బీజేపీ ఏ స్థాయిలో దిగజారుడు రాజకీయాలు చేస్తుందో నిజామాబాద్ సభలో మోదీ మాట్లాడిన దానిని బట్టి అర్థం చేసుకోవచ్చని తెలంగాణ రెడ్కో చైర్మన్ వై.సతీష్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్, సీఎం కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ప్రధాని మోదీపై మండిడ్డారు. అసలు మోదీ పుట్టిన తేదీ అబద్ధం. చాయ్ అమ్మింది అబద్ధం. చదువు అబద్ధం. తలా రూ.15 లక్షలు ఇస్తానన్నది అబద్ధం. అచ్చేదిన్ తెస్తానని చెప్పింది అబద్ధం. ఆయన, మాటలు, చేతల్లో ఒక్కటి కూడా నిజం లేదని విమర్శించారు. అబద్ధాల పునాదుల మీద పుట్టి.. జనాలకు అబద్ధాలను నిజాలుగా ప్రచారం చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాంటి మోదీ తెలంగాణకు వచ్చి నిజాలు ఎలా మాట్లాడతాడు. బీజేపీకి తెలంగాణలో పుట్టగతులు లేకుండా పోయాయి. దీంతో ఫ్రస్టేషన్ లో నోటికొచ్చిన అబద్ధాలన్ని చెప్పి ప్రజలను తప్పుదారి పట్టించి నాలుగు ఓట్లు వేయించుకుందామనే కుటిల ప్రయత్నం చేశారు. సిగ్గు,ఎగ్గు వదిలేసి ప్రధాని పదవికి ఉన్న గౌరవాన్ని దిగజార్చేలా మాట్లాడారని మండిపడ్డారు. నిజామాబాద్‌లో మోదీ మాట్లాడిన దాంట్లో ఒక్క మాట కూడా వాస్తవం లేదు. మోదీ మాట్లాడిన దాన్నిబట్టి చూస్తే రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఓట్ల కోసం ఇంకా ఎంత నీచానికి దిగజారుతారు. కుటిల రాజకీయాలు చేస్తారనేది ఊహించుకోవచ్చు అన్నారు. రాష్ట్రంలో అబద్ధాలు ప్రచారం చేసి అల్లకల్లోలం సృష్టించి తద్వారా ఓట్లు వేయించుకోవాలనే దుష్ట సంప్రదాయానికి బీజేపీ ప్రణాళికలు చేసినట్టు దీని ద్వారా స్పష్టమవుతున్నది. కాబట్టి ఫేక్ ఫ్యాక్టరీ అయిన బీజేపీ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.



## రైతుల ఉక్కు కవచం సిఎం కెసిఆర్

### ౖంతుల ఉక్కు కవచం సిఎం కెసిఆర్

### సిఎం కెసిఆర్‌తో రైతుల కళ్లలో వెలుగులు

### 300 కోట్లతో నిర్మించే పామాయిల్ పరిశ్రమ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి కేటీఆర్



నిర్మల్,అక్టోబర్4 : ఒకప్పుడు సాగునీళ్ల కోసం రైతులు తన్నుకునే పరిస్థితి ఉండే.. కాల్వలపై పెట్టిన మోటార్లను కాంగ్రెస్ పాలనలో అధికారులు కాల్వలో తన్నిన పరిస్థితి.. విద్యుత్ వైర్లను కోసేసిన పరిస్థితి. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. కాల్వలపై మోటార్లు పెట్టి.. బ్రహ్మాండంగా నీళ్లు పారించుకుంటున్నారు. ఇవాళ మనకు కేసీఆర్ ధైర్యం. రైతు రక్షణ కవచం మన ముఖ్యమంత్రి కేసీఆర్ అని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు. నిర్మల్ నియోజకవర్గంలో నిర్మల్ నియోజకవర్గంలో 50 వేల ఎకరాలకు సాగునీరందించే లక్ష్యంతో రూ. 714 కోట్లతో చేపట్టిన కాళేశ్వరం ప్యాకేజీ-27 (లక్ష్మి నర్సింహాస్వామి ఎత్తిపోతల పథకం)ని మంత్రి కేటీఆర్ ప్రారంభించారు. పోచంపాడ్ వద్ద రూ. 300 కోట్లతో నిర్మించే పామాయిల్ పరిశ్రమ నిర్మాణానికి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మంత్రి కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఒకప్పుడు ఎస్సారెస్పీ ఎండిపోయి ఆగమయ్యేది అని మంత్రి కేటీఆర్ తెలిపారు. మనం రివర్స్ పంపింగ్ చేపట్టిన తర్వాత ఎస్సారెస్పీ నిండుకుండలా మారింది. సముద్రంలాగా కనబడుతుంది. ఇది కేసీఆర్ వల్లే సాధ్యమైంది. సాగునీటి విషయంలో కష్టాలు తప్పాయి.. కాబట్టి ఓటు వేసే ముందు రైతులు ఆలోచించాలి. 24 గంటల కరెంట్ వస్తుందంటే.. రైతుబంధు తీసుకొని ధైర్యంగా వ్యవసాయం చేస్తున్నాడంటే అందుకు కేసీఆర్ కారణం. రైతుబీమాతో రైతుల కుటుంబాలను ఆదుకుంటున్నాం. అదే విధంగా కేసీఆర్ వడ్లను కొంటున్నాడు. నరేంద్ర మోదీ కొన్నా కొనకపోయినా.. నష్టమొచ్చినా భరిస్తాడనే విశ్వాసం, నమ్మకం రైతులకు ఏర్పడిందని మంత్రి కేటీఆర్ తెలిపారు. రూ. 300 కోట్లతో పామాయిల్ పరిశ్రమకు శంకుస్థాపన చేశామని మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. పామాయిల్‌ను మన దేశంలో 75 శా తం మంది ఉపయోగిస్తున్నారు. మనం వినియోగించే పామాయిల్‌ను ఇండోనేషియా, మలేషియా నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. వరి ధాన్యం ఉత్పత్తిలో హర్యానా, పంజాబ్‌ను అధిగమించిపోయాం. కాబట్టి అందరూ వరి ధాన్యం పండించకుండా ఉండేందుకు ఆయిల్ పామ్ పంటలను ప్రోత్సహిస్తున్నాం. ఇక్కడ తయారయ్యే పామాయిల్‌ను భారతదేశానికి పంపాలనే ఉద్దేశంతో ఇక్కడ ఫ్యాక్టరీ పెట్టుకుంటున్నాం. ఆయిల్ పామ్ తోటలో అంతర్ పంటలు వేసుకోవచ్చు. వరి కాకుండా ఏ ఇతర పంటలైనా వేసుకోవచ్చు. గెలలు వచ్చే వరకు అంటే మూడు నాలుగేండ్ల వరకు అంతర్ పంటలు పండించుకోవచ్చు. నిర్మల్, ఆదిఅలాబాద్, నిజామాబాద్, సిరిసిల్ల జిల్లాల రైతులు పండించిన ఆయిల్ పామ్ పంటను ఈ ఫ్యాక్టరీ వాళ్లు కొని ప్రాసెస్ చేస్తారు. 35 ఏండ్ల వరకు ఢోకా లేదు. నెలకు జీతం తీసుకున్నట్టే రూ. 12 వేలు బ్రహ్మాండంగా నెల నెల ముడుతాయి. అప్పుడప్పుడు ఎక్కువ కూడా రావొచ్చు. సంవత్సరానికి ఎకరానికి లక్షన్నర ఆదాయం ఆయిల్ పా మ్ రైతులకు వచ్చే అవకాశం ఉంది. ఆయిల్ పామ్ పంటకు కోతులు, పందుల బెడద ఉండదు. ఈ ఫ్యాక్టరీ ద్వారా స్థానిక పిల్లలకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రాష్ట్రంలో వ్యవసాయం పండుగ అయింది అని మంత్రి కేటీఆర్ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ నాయకులు ఇజ్జత్ లేదు

### కరెంట్‌పై మాట్లాడే దమ్ముందా..?

### బిజెపికి మతపిచ్చి ఎక్కువ

### దమ్ముంటే అభివృద్ధిలో పోటీపడాలి : మంత్రి కెటిఆర్

నిర్మల్,అక్టోబర్4 : కరెంట్ గురించి మాట్లాడడానికి కాంగ్రెస్ నాయకులకు ఇజ్జత్ ఉండాలె అని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ ధ్వజమెత్తారు. దేశంలో రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే అని మంత్రి స్పష్టం చేశారు. నిర్మల్ పట్టణంలో వందల కోట్ల రూపాయాలతో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డితో కలిసి మంత్రి కేటీఆర్ ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. దివాలాపూర్ మండలంలో రూ. 714 కోట్లతో నిర్మించిన శ్రీ లక్ష్మి నర్సింహాస్వామి ఎత్తిపోతలకు ప్రారంభించుకున్నాం అని కేటీఆర్ తెలిపారు. ఈ ప్రాజెక్టు కింద 50 వేల ఎకరాలకు సాగునీరు ఇస్తున్నాం. సోన్ మండలం పాక్‌పట్ల గ్రామంలో రూ. 300 కోట్లతో పామాయిల్ ఫ్యాక్టరీకి శంకుస్థాపనం చేశాం. ఈ ఫ్యాక్టరీలో 300 మందికి ప్రత్యక్షంగా, మరో వెయ్యి మందికి పరోక్షంగా ఉపాధి లభించనుంది. నిర్మల్ పట్టణంలో వందల కోట్ల రూపాయాలతో అభివృద్ధి కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేసుకున్నాం అని మంత్రి తెలిపారు. రెండు సార్లు కేసీఆర్‌ను ఆశీర్వదించి, ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రాన్ని నడుపమని అవకాశం ఇచ్చారని కేటీఆర్ తెలిపారు. మళ్లీ ఎలక్షన్లు వస్తున్నాయి. ఈ తొమ్మిదినరేండ్లలో ఏం చేశామో.. మళ్లా ఎందుకు ఓటేయాలని కోరుతున్నామో.. చెప్పడానికి వచ్చాం. మేం చేసింది, చెప్పింది నిజమైతే కడుపు నిండా ఓట్లు వేయండి. ఒక వేళ మేం చెప్పింది తప్పయితే ఓట్లు వేయకండి. 2014లో కరెంట్, తాగు, సాగునీటి పరిస్థితి ఎట్ల ఉండే. ఇప్పుడు ఎట్ల ఉందో ఆలోచించి ఓటేయండి. నిర్మల్ పట్టణం అభివృద్ధి చెందింది. 2014కు ముందు ఏదైనా కష్టమొస్తే.. జిల్లా కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారుల దగ్గరకు వెళ్లాలంటే 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఆదిలాబాద్‌కు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ అవసరం లేకుండా నిర్మల్‌లోనే కలెక్టరేట్, ఎస్పీ కార్యాలయాలను ప్రారంభించుకున్నాం. రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులందరూ ఇక్కడకు వచ్చారు. మన కలెక్టరేట్లు ఉన్నట్లు.. ఇతర రాష్ట్రాల్లో సెక్రటేరియట్లు కూడా లేవు అని కేటీఆర్ తెలిపారు. 2014కు ముందు తాగునీటి కోసం ఎన్నో ఇబ్బందులు ఉండేవని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ రాకముందు ఎండాకాలం వచ్చిందంటే సర్పంచ్‌లు, జడ్పీటీసీ, ఎంపీపీ, ఎమ్మెల్యేలకు భయం. ఎక్కడ కుండలు, బిందెలు అడ్డం పెడుతారో అనే భయం ఉండేది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి లేదు. ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నాం. పదేండ్ల కింద 10 గంటలు కరెంట్ పోతే అడిగినోళ్లు లేరు. ఇప్పుడు 10 నిమిషాలు కరెంట్ పోతే ఆగమైపోతున్నారు. ఒక్కటే గుర్తు చేస్తున్నా. 28 రాష్ట్రాల్లో రైతులకు 24 గంటలు ఉచితంగా కరెంట్ ఇవ్వడం లేదు. కేవలం కేసీఆర్ మాత్రమే ఉచిత కరెంట్ ఇస్తున్నారు. ఎక్కడ ఉన్నది కరెంట్ మాకు కనబడుతలేదు అని బీజేపీ, కాంగ్రెస్ నాయకులు అంటున్నారు. నిర్మల్ జిల్లాలో ఉన్న కాంగ్రెస్, బీజేపీ నాయకులకు బస్సులు ఏర్పాటు చేస్తాం. ఏ ఊరికి పోతరో పోండి. ఏ టైంకు పోతరో పోండి. వరుసగా నిలబడి గట్టిగా కరెంట్ తీగలను పట్టుకోండి.. కరెంట్ వస్తుందో లేదో తేలిపోతది. రాష్ట్రానికి కూడా దరిద్ర్యం వదిలిపోతది. మాట్లాడానికి సిగ్గు శరం ఉండాలి.

2014కు పూర్వం కరెంట్ సమస్యలు ఉండేవి. కరెంట్ గురించి మాట్లాడటానికి కాంగ్రెస్ నాయకులకు ఇజ్జత్ ఉండాలె. రోజుకు 6 గంటల కరెంటని చెప్పి.. ఏనాడూ ఆరు గంటలు ఇవ్వలేదు. మూడు గంటలు ఒకసారి, మరోసారి మూడు గంటల కరెంట్ ఇచ్చేవారు. ఎరువులు, విత్తనాల కోసం పోలీసు స్టేషన్లు, దుకాణాల ముందు చెప్పుల లైన్లు దర్శనమిచ్చేవి. ఇవాళ కడుపు నిండా కరెంట్ ఇస్తున్నారు కేసీఆర్. నేను చెప్పేది వాస్తవమైతే మాకు ఓటేయండి.. తప్పయితే మీకు ఇష్టమున్నట్లు ఓటు వేసుకోండి అని కేటీఆర్ సూచించారు.

# అడవుల ధ్వంసంతో జంతుజాలానికి ముప్పు

పర్యావరణానికి కలిగే అపార నష్టంతోబాటు ఆ అడవుల మీద ఆధారపడి తమ జీవనాన్ని కొనసాగిస్తున్న గిరిజనలు అభివృద్ధి గురించి కేంద్రం, రాష్ట్రాలు పెద్దగా పట్టించుకోవడం లేదు. అటవీ సంపదదతో పాటు, జంతు సంపదా హరించుకు పోతోంది. పులుల సంఖ్యను వేళ్ల మీద లెఉక్కపెట్టాల్సి వస్తోంది.పర్యావరణ విధ్వంసంతో పాటు, వన్యప్రాణులకు ఆవాసం లేకుండా చేయడం వల్ల జంతువులు అన్నవి లేకుండా పోతున్నాయి. అడవుల్లో చిన్న తరహా అటవీ ఉత్పత్తులను సేకరించి తమ జీవనాన్ని వెళ్ళదీస్తున్న చాలామంది పర్యావరణ విధ్వంసంతో హడలిపోతున్నారు. అడవులు ధ్వంసం అయితే వారి జీవనోపాధి ఏమౌతుందన్న విషయాలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు. వారికి ప్రభుత్వం ఏ ప్రత్యామ్నాయాన్నీ చూపించకుండా అడవులను ధ్వంసం చేయడానికి అనుమతిస్తే అది వారందరి జీవితాలనూ నాశనం చేయడమే ఔతుంది. ఉమ్మడి సంపదను కొందరు కొల్లగొట్టి తమ స్వప్రయోజనాలకు వాడుకుంటున్న ఫలితంగా అనేకుల జీవితాలు విధ్వంసం అవుతున్నాయి. పలు దళిత, గిరిజన సంఘాలు ఆందోళన చేస్తున్నా పట్టించుకోవడం లేదు. అటవీ భూములను ప్రైవేటీకరించే ఈ ప్రయత్నం ఒక పెద్ద సవాలును ముందుకు తెచ్చింది. అది కేవలం అడవీ భూములకు సంబంధించినదే కాదు, మొత్తం భూమికి సంబంధిం చినది. మన దేశంలో భూమి కొరత చాలా ఉంది. అంతే కాదు, ఆ కొరతను భర్తీ చేయడం కూడా అసాధ్యం.

అటువంటప్పుడు ఆ పరిమితమైన భూమిని ఏ విధంగా వినియోగిస్తున్నారు అనేది ముఖ్యం. ఇదే క్రమంలో పర్యావరణ పరిరక్షణకు అడవులను, కొండలను కాపాడుకుంటూనే జంత సంరక్షణకు చర్యలు చేపట్టాల్సి ఉంది. ఉపాధి, ఆహార భద్రత, తదితర సామాజిక లక్ష్యాలపై ప్రభావం చూపకుండా ముందుకు సాగాల్సి ఉంది. భూ వినియోగాన్ని మాత్రం సామాజికంగా నియంత్రించాల్సిందే. వరిసాగులో ఉన్న భూములను ఇతరత్రా వినియోగించడాన్ని నియంత్రిస్తూ కేరళ రాష్ట్రంలో చేసిన చట్టం కొంత ఆలచించేదిగా ఉంది. భూమి చేతులు మారాక దాని వినియోగం మారితే అనర్థాలు తప్పవు. పంట పొలంగా ఉన్నది కాస్తా ఇళ్ళ నిర్మాణానికో, ఫ్యాక్టరీ కట్టడానికో ఉపయోగిస్తే భూమి ప్రయోజనం దెబ్బతినగలదు. ఇలాచేస్తూ పోతే తినడానికి అవసరమైన పంటలను కూడా పండించలేని విధంగా భూముల సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుంని గుర్తించాలి. 1996లో సుప్రీం కోర్టు అటవీ భూములను వేరే విధంగా వినియోగించడాన్ని నిరోధిస్తూ తీర్పు చెప్పింది. పర్యావరణ రక్షణ దృష్ట్యా, స్వేచ్ఛా మార్కెట్ కార్యకలాపాలను నియంత్రిం చడం అవసరం. దేశ ప్రయోజనాలను కాపాడాలంటే ప్రైవేట్ కార్పొరేట్ల ప్రయోజనాలను నియంత్రించా ల్సిందే. ప్రస్తుతం మన దేశంలో భూ వినియోగం విషయంలో ప్రైవేట్ కార్పొరేట్ల ప్రయోజనాలు సామాజిక ప్రయోజనాలకు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నాయి. ఇప్పుడు రియల్ ఎస్టేట్ మార్కెట్ అవసరాల కోసం, గోల్ఫ్ కోర్సుల కోసం చాలా ఎక్కువమంది పేదలు నివసిస్తున్న భూములను ఖాళీ చేయిస్తున్నారు. స్వల్ప సంఖ్యలో ఉండేవారికోసం అధిక సంఖ్యాకుల ప్రయోజనాలను దెబ్బ తీస్తున్నారు. ఇటీవల పట్టణీకరణ కారణంగా వ్యవసాయ పొలాలన్నీ రియల్ వెంచర్లుగా మారుతున్నాయి. ఇద్దరు వ్యక్తుల మధ్య భూ లావాదేవీ జరిగినప్పుడు దానిని కొనేవారు సామాజికంగా ఆమోదయోగ్యమైన రీతిలోనే వినియోగించాలన్న షరతును విధించడం వల్ల కొంత ప్రయోజనం సాధించవచ్చు. భూమితో సహా అన్ని సంపదలూ సమిష్టిగా హరించుకుపోతున్నా ప్రభుత్వాలు కళ్లు తెరవడం లేదు. చిన్న చిన్న రైతుల చేతుల్లో ఉండే భూమి కాస్తా కొద్దిమంది కార్పొరేట్ల హసతగం అవుతోంది. రియల్ ఎస్టేట్ రంగంలో, ఇతర రంగాలలో ఉన్న కార్పొరేట్లు ప్రాజెక్టులు చేపట్టి లాభాలను పిండుకోవడం కోసం దేశంలోని విస్తారమైన అటవీ ప్రాంతాలను నాశనం చేస్తున్నారు. దీంతో భవిష్యత్ తరాలకు అడవులు లేకుండా పోయే ప్రమాదం ఏర్పడింది. మనదగ్గర జంతుజాలం అంతరించి పోతోంది. ఎక్కడి నుంచో చీతాలను తెచ్చి పెంచుకునే దుస్థితి ఏర్పడింది. అయినా అవికూడా ఇక్కడ మనుగడ సాగించలేకపోయాయి. ఈ అనర్థాలు పోవాలంటే అడవుల విధ్వంసాన్ని ఆపాలి. కొండలను నరికి వేయడంపై యుద్ధం చేయాలి. అటవీ సంరక్షణ చట్టానికి పదును పెట్టాలి. కొన్ని అటవీ ప్రాంతాలను ఇకముందు అడవులుగా పరిగణించకుండా చేస్తున్నా యత్నాలకు అడ్డుకట్టవేసి అటవీ సంరక్షణ చట్టం కోరలు పెంచాలి. 1996లో సుప్రీం కోర్టు వెలువరించిన తీర్పు ప్రకారం అటవీ ప్రాంతంగా ఉన్న భూమిని, అది ఎవరి స్వాధీనంలో ఉన్నప్పటికీ, దానిని ప్రభుత్వ రికార్డుల్లో అటవీ ప్రాంతంగా నమోదు చేయకపోయినప్పటికీ, ప్రభుత్వం సంరక్షించాల్సిందే. అటవీ ప్రాంతాలను నమోదు చేయడంలో ప్రభుత్వ రికార్డులు ఘోరంగా ఉన్నాయి. అడవి అనే నిర్వచనమే చాలా అస్పష్టంగా ఉంది. ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉంది. అందువలన సుప్రీం కోర్టు ప్రతీ రాష్ట్రంలోనూ ఒక నిపుణుల కమిటీని నియమించాలని, రికార్డుల్లో లేని అన్ని అటవీ ప్రాంతాలనూ గుర్తించాలని, వాటన్నింటికీ అధికారికంగా అటవీ ప్రాంతాలుగా గుర్తింపునివ్వాలని, అప్పుడే వాటిని చట్ట ప్రకారం సంరక్షించడం సాధ్యపడుతుందని ఆ తీర్పులో ఆదేశించింది. తీర్పు వచ్చిన రెండు దశాబ్దాలు దాటినా హర్యానా, బీహార్, గుజరాత్, మహారాష్ట్ర వంటి పలు రాష్ట్రాల ప్రభుత్వాలు అటవీ ప్రాంతాలను గుర్తించడానికి కాని, వాటిని ప్రభుత్వ రికార్డులలో తగు విధంగా నమోదు చేయడానికి గాని ఏ విధమైన చర్యలూ తీసుకోలేదు. ఏకంగా చట్టానికే సవరణలు తెచ్చి రికార్డులకెక్కని అటవీ భూములకు ప్రభుత్వ సంరక్షణ లేకుండా చేస్తోంది. సుప్రీంకోర్టు ఉత్తర్వులను బేఖాతరు చేసిన రాష్ట్రాలను హెచ్చరించి ఆ తీర్పు అమలు జరిగేలా చూసి వుండాలి. లేదా కేంద్ర ప్రభుత్వమే ఒక నిపుణుల కమిటీని నియమించి అన్ని రాష్ట్రాల్లోనూ నమోదు కావలసిన అటవీ ప్రాంతాలను గుర్తించి అవి ప్రభుత్వ రికార్డుల్లో నమోదు చేయాలని ఆ యా రాష్ట్రాలను ఆదేశించాలి. ఇప్పటిదాకా, దేశంలో అటవీ భూముల విస్తీర్ణం వాస్తవంగా ఎంత ఉందో ప్రభుత్వం అధికారికంగా వెల్లడించలేదు.

# విద్యా హక్కు పరి రక్షణ అందరి బాధ్యత

## అక్టోబర్ 5... ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

ఏటా అక్టోబర్ 5న ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకొనే సంప్రదాయం 1994లో ప్రారంభమైంది. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం 5 అక్టోబర్, 1966 నాటిది. ఉపాధ్యాయులను మరియు వారి వృత్తిని ప్రభావితం చేసే సమస్యలను విశ్లేషించడానికి ఫ్రాన్స్‌లోని పారిస్ లోని ఉపాధ్యాయుల స్థితిగతులపై ప్రత్యేక ఇంటర్ గవర్నమెంటల్ సమావేశం ఏర్పాటు చేయబడింది. ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని అంతర్జాతీయంగా గుర్తించి ప్రపంచ వ్యాప్తంగా జరుపు కోవాలని ఎడ్యుకేషన్ ఇంటర్నేషనల్ (ఇఐ) (ప్రపంచవ్యాప్తంగా విద్యా నిపుణులను సూచించే గ్లోబల్ యూనియన్ ఫెడరేషన్) సూచించింది. 100 కి పైగా దేశాలు ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటాయి. ఎడ్యుకేషన్ ఇంటర్నేషనల్ మరియు దాని 401 సభ్య సంస్థల ప్రయత్నాలు ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా వ్యాప్తి చేయడానికి మరియు దాని



గుర్తింపుకు దోహద పడ్డాయి. అక్టోబర్ 5 ప్రపంచ పిల్లలకు విద్యను అందించడంలో బోధనా వృత్తి చేసిన కృషిని గుర్తు చేస్తుంది. ఉపాధ్యాయ దినోత్సవం వాస్తవానికి మన జీవితంలో ఉపాధ్యాయులు పోషిస్తున్న కష్టాలను, సవాళ్లను మరియు అసమానమైన పాత్రను గుర్తించే వేడుక భావి తరాలకు విద్యా ప్రణాళికలు ఎలా ఉండాలనే అంశంపై ఉపాధ్యాయుల మద్దతు కూడగట్టేందుకు విద్యాలయాలలో వేడుకగా దీన్ని నిర్వహిస్తున్నారు. విద్యను పొందడం మాత్రమే హక్కు కాదు, సరైన ఉపాధ్యాయుడి వద్ద విద్యను అభ్యసించడం కూడా హక్కే. ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం ప్రధాన లక్ష్యం 'విశ్వ వ్యాప్తంగా ఉన్న విద్యా వేత్తలను ప్రశంసించడం వారి నైపుణ్యాలను అంచనావేయడం, వాటిని మెరుగు పరచడం'. బోధనకు సంబంధించిన సమస్యలను చర్చించు కోవడానికి దీన్ని ఒక అవకాశంగా పరిగణి స్తున్నారు.

కాలం ఎంతగా మారినా మన సమాజం ఉత్తమ ఉపాధ్యా యులను అధికంగా తయారు చేయలేక పోతుందనేది సత్యం. సాధారణ ఉపాధ్యాయుడు పాఠాల్ని బోధిస్తాడు. మంచి ఉపాధ్యాయుడు వాటిని వివరిస్తాడు. ఉత్తమ ఉపాధ్యా యుడు విశదీకరిస్తాడు. గొప్ప ఉపాధ్యాయుడు స్ఫూర్తిని అందిస్తాడు. గురువుల బోధనతోనే విద్యార్థులు ప్రపంచాన్ని తెలుసు కుంటారు, ఉన్నత వ్యక్తులుగా ఎదుగుతారు. ప్రపంచంలో సుమారు 80కోట్ల మంది నిరక్షరాస్యులు ఉండగా అందులో 23.8 కోట్ల మంది మనదేశం లోనే ఉన్నట్లు వెల్లడైంది. 'ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ యునెస్కో అక్టోబర్ 5వ తేదీని 'వరల్డ్ టీచర్స్ డే'గా ప్రకటించింది. ప్రపంచ వ్యాప్తంగా ఎంతోమంది ప్రసిద్ధ గురువులు ఉన్నారు. న్యూటన్, పైథాగరస్, సర్వేపల్లి రాధాకృష్ణన్ మొదలైన వారు ఆదర్శంగా నిలిచారు. విశ్వామిత్రుడు, సాందీపుడు, పరశు రాముడు, ఆదిశంకరాచార్యులు, ద్రోణా చార్యులు, పరమహంస మొదలైన వారంతా పేరొందిన గురువులు. విద్య అనే ఆస్తిని సమానంగా పంచగల శక్తి ఒక ఉపాధ్యాయుడికే ఉంది. ప్రజాదరణ, అపారమైన గౌరవం ఉన్న కారణంగానే ఎంతోమంది ఉపాధ్యాయులు నాయకులయ్యారు.

వీరిలో ముఖ్యంగా చెప్పుకోవాల్సిన వారు డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్. ఒక అధ్యాపకుడు భారత దేశానికి రాష్ట్రప్రతిగా పనిచేసిన ఘనత ఆయనకే చెల్లింది. ఆయన పుట్టిన రోజును మన దేశంలో ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపు కుంటాము. ప్రఖ్యాత శాస్త్రవేత్త అబ్దుల్ కలాం రాష్టపతిగా పదవీకాలం ముగియ గానే చెన్నైలోని అన్నా విశ్వ విద్యాలయంలో అధ్యాపకుడిగా చేరారు. బోధన చేస్తూనే ఆయన తుదిశ్వాస విడిచారు. యావత్ ప్రపంచానికి ఆయన గొప్ప సందేశాన్ని అందించారు. జ్ఞాన సముపార్జన గురువు బోధన వలనే సంపూర్ణంగా సిద్ధిస్తుంది. 'గు'శబ్దంధకారే స్యాత్/ 'రు'శబ్దంతి నిరోధతః, అంధకార నిరోధితం/ గురురీత్య బిదీయతే... అనే ఆర్యుల మాటలను పరికించి చూస్తే 'అజ్ఞానమనే అంధకారాన్ని పారద్రోలి జ్ఞానమనే కాంతులను వెలిగించే వారినే నిజమైన గురువులుగా భావించవచ్చు. నీతివంతమైన జీవనానికి అలవాటుపడే విద్యార్థులను ఉపాధ్యాయులు తీర్చిదిద్ద గలగాలి. సమాజాలు మారొచ్చు, సిద్ధాంతాలు మారొచ్చు. కానీ విద్యార్థి, ఉపాధ్యాయుల మధ్య సంబంధం శాశ్వతమైనది. ఈ విషయాన్ని యువ ఉపాధ్యా యులు గుర్తుంచు కోవాలి. ద్యార్థుల భవిష్యత్‌పైనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంటుంది. సమాచారం అందివ్వడంతోనే ఉపాధ్యాయుడి పాత్ర ముగియదని నిజానికి ఉపాధ్యాయుడు రకరకాల నైపుణ్యాల్ని విద్యార్థులకు అందించ వలసి ఉంటుందని కొఠారి కమిషన్ పేర్కొంది. జాతి నిర్మాణంలో తల్లిదండ్రుల తర్వాత కీలకపాత్ర పోషించేది గురువే అవుతాడు. అనేక మంది గురువులు విద్యార్థుల మదిలో ప్రముఖ స్థానాన్ని ఏర్పరుచు కున్నారు. ఇందుకు ఉదాహరణలుగా శ్రీరాముడు- విశ్వామిత్రుడు, శ్రీకృష్ణుడు- సాందీపుడు, శివాజీ- సమర్ధ రామదాసు, వివేకానంద- రామకృష్ణ పరమ హంసలను పేర్కొనవచ్చు.

మాతృదేవోభవ- పితృదేవోభవ- ఆచార్య దేవోభవ అన్నారు పెద్దలు. తల్లిదండ్రుల తరువాతి స్థానం గురువుదే అని స్పష్టం చేశారు. ఉపాధ్యాయ వృత్తిలో అడుగు పెట్టేవారు తమ వృత్తిని ప్రేమించే లక్షణం కలిగి ఉండాలి. తాము భావి పౌరులను తీర్చిదిద్దు తున్నామనే భావన ఉండాలి. విద్యార్థి ఎగిరే గాలిపటం అయితే దానికి ఆధారమైన దారం గురువు. ఉపాధ్యాయులు తమ మేధో సంపత్తిని పెంపొందించు కోవాలి. తమ జీవిత కాలంలో కనీసం నాలుగు తరాల భవిష్యత్తు ఆధారపడి ఉంటుందనే విషయాన్ని గమనించాలి. వృత్తి నైపుణ్యాల పెంపు, కంప్యూటర్ వినియోగం, డిజిటల్ లిటరసీ కార్యక్రమాలను నిర్వహించాలి. బాలబాలికల్లో విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు కృషిచేయాలి. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ 'మార్చలేని గతాన్ని గురించి ఆలోచించవద్దు.. చేతిలోఉన్న భవిష్యత్తు కోసం శ్రమించు' అనేవారు. ఉపాధ్యాయుడు తన బోధనా పద్ధతుల్ని పునః సమీక్షించుకొని తదనుగుణంగా విద్యార్థులను నవ సమాజానికి అందించాలి. ఒకప్పుడు గుమాస్తాలను తయారుచేసే విధంగా విద్యాలక్ష్యం వుండేది. నేడు సామాజిక ప్రాధాన్యతలు మారి పోయాయి. దేశానికి పరిశోధకులు కావాలి. వ్యక్తుల స్వభావాన్ని, సామర్థ్యాన్ని, వారి భవిష్యత్తును తీర్చిదిద్దే పవిత్రమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని ప్రవచించిన అబ్దుల్ కలాం పలుకులకు సార్థకత చేకూర్చాలి. నేటి యువ ఉపాధ్యాయులు అందుకు కంకణ బద్ధులై వృత్తిని నిబద్ధతతో నిర్వర్తించాలి. కోవిడ్ 19 మహమ్మారి ఇప్పటికే ప్రపంచ వ్యాప్తంగా విద్యావ్యవస్థలు ఎదుర్కొంటున్న సవాళ్లకు ఊతమిస్తున్నది.

ఇప్పుడు గతంలో కంటే, విద్యా హక్కును పరిరక్షించడానికి ప్రతి ఒక్కరూ ఉపాధ్యాయులతో కలిసి పనిచేయాలి. ఉపాధ్యాయ లోకం కానీ రిమోట్ లెర్నింగ్ అందించ డానికి, వెనక బడుతున్న విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి, పాఠశాలలను తిరిచునందున అభ్యాస అంతరాలను తగ్గించేలా ఉపాధ్యాయుల కృషి పరంగా ఇది చాలా కీలక సమయం. విద్య యొక్క భవిష్యత్తును మరియు బోధనా వృత్తిని రూపొందించడంలో ఉపాధ్యాయుల పాత్ర చాలా ముఖ్యం.

# ఎప్పు డైనా ఎన్నికల షెడ్యూల్

## జిల్లాల్లో బిజీగా బిఆర్ఎస్ నేతలు

## అభివృద్ధి కార్యక్రమాలతో మంత్రుల బిజీ

హైదరాబాద్,అక్టోబర్4 : ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడైనా రావచ్చన్న యోచనలో మంత్రులు, ఎమ్మెల్యేలు బిజీగా ఉన్నారు. తమ నియోజకవర్గాల్లో సుడిగాల పర్యటనలు చేస్తున్నారు. అనేక కార్యక్రమాలను చకచకా పూర్తి చేస్తున్నారు. మంత్రులు సొంత నియోజకవర్గాలు వీడి బయటకు రావట్లేదు. అభివృద్ధి పనులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. గ్రామాల్లో అప్పుడే ప్రచారహోరును చేపట్టారు. మేళతాళాలు, జులూస్‌లు మొదలయ్యాయి. అభ్యర్థుల ప్రకటన తర్వాత పూర్తిగా సొంత నియోజకవర్గాలకే పరిమితమయ్యారు. ఎప్పుడో ఒకసారి తప్ప పక్క నియోజకవర్గాల వైపు కన్నెత్తి చూడటంలేదు. హైదరాబాద్‌లోనూ అరుదుగానే కనిపిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా గెలిచి తీరాలనే లక్ష్యంతో గ్రౌండ్‌లోనే పని చేసుకుంటున్నారు. మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు జిల్లాల పర్యటనకు వెళ్తే తప్ప.. ఉమ్మడి జిల్లాల్లోనూ మంత్రులు కనిపించడంలేదు. తాము గట్టెక్కేందుకే ప్రాధాన్యమిస్తున్నారు. మంత్రి వర్గంలో సీఎం కేసీఆర్ సహా 18 మంది మంత్రులుండగా ఇందులో ముగ్గురు మండలి సభ్యులు. కేటీఆర్, హరీశ్ రావు మాత్రమే రాష్ట్రమంతా చుట్టేస్తున్నారు. మంత్రులు మహమూద్ అలీ, సత్యవతి రాథోడ్ రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే పలు కార్యక్రమాలకు హాజరవుతున్నారు. వికారాబాద్ జిల్లా అభ్యర్థులను గెలిపించేందుకు మహేందర్‌రెడ్డి పనిచేస్తున్నారు. ఆగస్టు 21న 115 మంది అభ్యర్థులను కేసీఆర్ ప్రకటించారు. దీనికంటే కొన్ని నెలల ముందు నుంచే మంత్రి పువ్వాడ అజయ్ ఖమ్మం సెగ్మెంట్ దాటి బయటకు రాలేదు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ నుంచి గట్టి పోటీ ఉండటంతోనే ఆయన నియోజకవర్గం వదిలి బయటకు రావడంలేదని సొంత పార్టీ నేతలు చెప్తున్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కూడా అభ్యర్థుల ప్రకటనకు ముందు నుంచే నియోజకవర్గంపై ఫోకస్ పెట్టారు. ప్రగతి భవన్‌లో ఎక్కువ.. నియోజకవర్గంలో ఎప్పుడో ఒకసారి కనిపించే మంత్రి ప్రశాంత్ రెడ్డి ఇప్పుడు బాల్కొండ సెగ్మెంట్‌కే పరిమితం అయ్యారు. పోయిన సారి స్వల్ప ఓట్లతో గెలిచిన కొప్పుల ఈశ్వర్ కూడా ధర్మపురి నియోజకవర్గం దాటి బయట అడుగు పెట్టడం లేదు. కరీంనగర్?కు గంగుల కమలాకర్, నిర్మల్‌కు ఇంద్రకరణ్ రెడ్డి, మహబూబ్‌నగర్?కు శ్రీనివాస్ గౌడ్ పరిమితం అయ్యారు.




## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం

'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...

-ఎడిటర్

# అపాయంలో ఉపాయం



ఒక అడవిలో అనేక రకాల జంతువులు నివసిస్తున్నాయి. ఆ జంతువులకి రారాజు మృగరాజు. మృగరాజు అయిన సింహం గంభీరంగా ఉండి, అడవిలో ఉన్న జంతువుల పైన అభిమానంతో స్వార్థం లేకుండా పాలన చేస్తుంది. ఇలా ఉండగా ప్రక్క అడవి నుండి "కుటిల"అనే నక్క ఈ అడవికి వచ్చింది. జంతువులన్నింటితో స్నేహం చేసింది. ఆ జంతువులన్నీ నక్కకి మృగరాజుని పరిచయం చేశాయి ఈ జంతువులన్నీ వట్టి అమాయకపు జీవులు అందుకే ఈ అడవికి ఎప్పుడు రారాజు సింహం అవుతుంది అని అనుకుని, ఈ సింహం ఆటలు ఇంకా సాగనివ్వరాదు అనుకుంది టక్కరి నక్క. వెంటనే ఒక ఉపాయం ఆలోచించింది నక్క ప్రతిరోజు సింహం వేటాడడానికి అడవిలో ఏ మూల జంతువులు ఉన్నాయో చూపిస్తూ మృగరాజుకి దగ్గర అయింది నక్క. ఒకరోజు నక్క తన కుటిల బుద్ధితో రా రాజా! ఈ అడవికి దగ్గరలో ఒక చిన్న గూడెం ఉంది. ఆ గూడెంలో మేకలు అధికంగా ఉన్నాయి, వాటి మాంసం చాలా రుచిగా ఉంటుంది. మిమ్మల్ని అక్కడికి తీసుకువెళ్తానంది నక్క. సింహం సరే అంది. ఇద్దరూ కలిసి గూడెం వెళ్లి మేకల మందపై దాడి చేశారు. మేకలన్నీ తప్పించుకున్నాయి ఆ మందలో ఒక అవిటి మేక సింహం కి దొరికిపోయింది. సరే దీనిని ప్రాణంతో అడవికి తీసుకువెళ్లి అక్కడే తిందాము అనింది సింహం. అలాగే మృగరాజ అంది నక్క.

ఈ మూడు జంతువులు గూడెం నుండి అడవికి వెళ్తున్నాయి, మార్గం మధ్యలో ఒక బావి ని చూసింది సింహం. వేటాడి అలసిపోవడం వలన బావిలో నీరు త్రాగుదాము అంది. నక్కహా! అంది. ఈ ముగ్గురూ బావి దగ్గరికి వెళ్లారు..

ఇదే మంచి సమయం సింహం ఎలాగూ అలసి ఉంది దీనిని బావిలోకి తోసేస్తా అని నక్క బావిలోకి చూస్తూ రా రాజా! నీళ్లు మీదకే ఉన్నాయి తాగండి అని అంది. సరే అని సింహం నీటిని చూస్తుండగా,, అదే సమయంలో హఠాత్తుగా అవిటి మేక పరుగు పరుగున వచ్చి నక్కకి తలతో బావిలోకి తోస్తుంది. నక్క బావిలో మునిగిపోతుంది. రా రాజా! నక్క కపట బుద్ధి తెలియక దానిని నమ్మారు మీరు. అది మీ ప్రాణానికే అపాయం తలపెట్టింది. మృగ రాజా! నన్ను అవిటి దాన్ని చేసింది ఆ నక్కే, అవునా? అంది సింహం. రా రాజా! ఆ నక్క వారం క్రితమే నన్ను వేటాడి పట్టుకుంది, నేను దానికి మస్కా కొట్టి నన్ను నేను రక్షించుకున్న, అదెలాగంటే,

నన్ను గూడెం లో ఉన్న అమ్మవారికి బలి ఇవ్వడానికి మొక్కుకున్నారు, ఆ అమ్మవారి బలిని నీవు తింటే, నీవు అమ్మవారికి బలి అయిపోతావు, అని తెలివిగా నక్క భారీ నుండి తప్పించుకున్నాను. అందుకే నక్క కపట బుద్ధి నాకు బాగా తెలుసు అని మేక అంది..

మృగ రాజా! మిమ్మల్ని బావిలోకి తోసి అడవికి రాజు అవ్వాలనుకుంది నక్క. అలాంటి కపట బుద్ధి కలవారు రాజు అయితే అడవిని, జంతువులని సర్వనాశనం చేస్తారు. అందుకే నేను నక్కని బావిలో తోసేసా.

రారాజు అంటే మీరు మృగరాజ! ఒక ఏనుగుని వేటాడి దాని కుంభస్థలంలో ఉన్న కొంచెం రక్తాన్ని తాగి, తక్కిన మాంసాన్ని అడవిలో జంతువులకు ఆహారంగా పడేస్తుంటారు మీరు. మృగరాజ! ఎప్పటికీ మీలాంటి మంచివారే రాజుగా ఉండాలి. మీ పాలనలో జంతువులన్నీ సుఖంగా ఉన్నాయి. కుటిల బుద్ధి కల నక్క మధ్యలో వచ్చి మధ్యలో పోయింది. అని పలికింది మేక.

మేక మిత్రమా! నువ్వు నాకంటే చిన్న ప్రాణివైనా అపాయంలో ఉపాయాన్ని ఆలోచించి నక్క మోసము నుండి నన్ను కాపాడావు. ఇకనుండి మీ గూడెం లో ఉన్న మేకలకు మా జంతువుల వలన అపాయం జరగనివ్వను అని హామీ ఇస్తున్నాను. అని రారాజు పలికింది.

సింహం ఇలా అంది. మేక మిత్రమా! నువ్వు క్షేమంగా మీ గూడెం కి తిరిగి వెళ్ళిపో అని చెప్పింది సింహం.

ఇక సెలవు రారాజా! అంటూ మేక తన గూడెం కి ఆనందంగా వెళ్లిపోయింది..

**బల్ల కృష్ణ వేణి, పలాస**

# తల్లి ప్రేమ



అనగనగా రామాపురం అనే రాజ్యానికి ఒక రాజు ఉండేవాడు. ఆ రాజు భార్య పేరు పద్మావతి. ఆ రాణి ఎంతో మంచిది. రాజు వద్ద పనిచేసే మంత్రులను, ఇంటి పనివారిని కూడా ఎంతో బాగా చూసుకుంటుంది.ఒక రోజు రాణి అంతఃపురంలో ఉండగా అక్కడ ఒక చెట్టుకు ఒక పక్షి గూడు వేలాడటం చూస్తుంది. ఆ గూటిలో ఒక మగ పక్షి, మరియు ఆడపక్షి మరియు వాటికి పుట్టిన చిన్న పిల్లలు ఉన్నాయి. అయితే పిల్లపక్షులకు ఎగరడం రాకముందే తల్లి పక్షి చనిపోతుంది. తండ్రి పక్షి ఆహారం కోసం బయటకు వెళుతుంది. ఇంతలో అక్కడికి మరొక ఆడ పక్షి వస్తుంది. అది ఆ చిన్న పక్షి పిల్లలను ముక్కుతో పొడుస్తుంది, రెక్కలతో కొడుతోంది. అది చూసిన రాణి ఎంతో బాధ పడుతుంది. రాణి తల్లి పక్షి ఉంటే పాపం పిల్లలకు ఇలా అయ్యేది కాదు కదా అనుకుంటుంది. "రేపు తను చనిపోయినా తనకు పుట్టిన పిల్లల బ్రతుకు కూడా ఇంతే అవుతుంది కావచ్చు" అని ఏడుస్తుంది. అప్పుడే రాజు అక్కడికి వస్తాడు. రాణిని ఎం జరిగిందని అడుగుతాడు.రాణి తాను చూసిన విషయం రాజుకు చెపుతుంది. రేపు నేను చనిపోతే నీవు మళ్లీ పెళ్లి చేసుకుంటావా అని రాజును అడుగుతుంది రాణి. నేను మళ్ళీ పెళ్లి చేసుకోను అంటాడు రాజు. అయినా పక్షులకు ఎదో జరిగిందని నీవు చనిపోతావని ఎందుకు అంకుంటావు. నీకు ఏంకాదని అంటాడు రాజు. రాణి మాత్రం తన పిల్లల గురించే ఆలోచిస్తూ ఆ దిగులుతోనే కొన్ని రోజులకు చనిపోతుంది. రాణి చనిపోయినా కొన్ని రోజుల తర్వాత బంధువులు అందరూ రాజును మళ్లీ పెళ్లి చేసుకొమ్మని కోరుతారు. నేను రాణికి మాట ఇచ్చాను కాబట్టి మళ్లీ పెళ్లి చేసుకోను అంటాడు రాజు. కానీ పిల్లల కొరకైనా మళ్లీ పెళ్లి చేసుకొమ్మని ఒత్తిడి తెస్తారు. రాజు కింద పనిచేసే మంత్రులు కూడా అదే మాట చెపుతారు. అందరూ కలిసి రాజుకు కళావతి అనే మరొక యువరాణితో రెండో పెళ్లి చేస్తారు. రాజు రెండో భార్య పిల్లలను చాలా బాధపెడుతుంది. కానీ పిల్లలకు 'తల్లి పద్మావతి కలలో కనబడి మీకు ఎం కాదు మీరు భయపడకండి. మీకు నేను అండగా ఉంటాను' అని చెపుతుంది. ఒకవేళ తనకు కొడుకు పుడితే ఈ రాజ్యం తన కొడుకుకు కాకుండా మొదటి భార్య పిల్లలకే రాజు రాజ్యం ఇస్తాడని రెండో భార్య కళావతి అనుకుంటుంది. ఒక రోజు రాజు లేని సమయం చూసి మంత్రులను పిలిచి అడవిలోకి తీసుకెళ్లి పిల్లలను చంపమని అదేశిస్తుంది.మంత్రులు పిల్లలను అడవిలోకి తీసుకు వెళ్తుండగా ఏడుస్తారు. ఎందుకు ఏడుస్తున్నారు అని పిల్లలను మంత్రులు అడుగుతారు. దానికి వారు అమ్మ గుర్తొచ్చింది అని చెపుతారు. మా అమ్మ బ్రతికి ఉంటే మాకు ఇన్ని కష్టాలు ఉండేవి కాదు కదా అని అంటారు. అప్పుడు మంత్రులకు చాలా బాధ వేసింది. పిల్లల అమ్మ, రాణి పద్మావతి తమకు చేసిన సహాయంను గుర్తుచేసుకుంటారు. రాజు మొదటి భార్య మంచితనంను, రెండో భార్య చెడుబుద్ధిని మంత్రులు తెలుసుకుంటారు. రాజు పిల్లలను ఒక గుహ వద్ద వదిలి, వారికి కావలసిన ఆహారం ఇచ్చి రాజ్యానికి వస్తారు. వేరే రాజ్యం నుండి తిరిగి వచ్చిన రాజు పిల్లల గురించి రాణిని అడుగుతాడు. రాణి సమాధానం చెప్పదు. మంత్రుల ద్వారా జరిగిన విషయం తెలుసుకుంటాడు. రాణిని తిట్టి అనంతపురం నుండి పంపిస్తాడు. అడవికి వెళ్లి పిల్లలను రాజ్యానికి తీసుకువస్తాడు. వారిని బాగా చూసుకుంటూ పెంచి పెద్ద చేస్తాడు. 'తమ తల్లి ప్రేమ, మంచితనమే తమను బతికించిది' అని పిల్లలు అనుకుంటారు. రాజు రెండో భార్య కళావతి రాజ్యం నుండి వెళ్లగొట్టటం వలన ఆకలికి తట్టుకోలేక కొన్ని రోజులకు చనిపోతుంది. ఆ తర్వాత రాజు తన కొడుకులకు రాజ్యాధికారం కట్టబెడుతాడు.

నాగుల ఆలేఖ్య, 10 వ తరగతి,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల

**నర్సింహుల పల్లి, పెద్దపల్లి జిల్లా**

prajamantalau daily pages (05-10)_times of varha main (13-2).qxd 10/4/2023 10:30 PM Page 4



# నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి

### 20 లక్షల వ్యయంతో నిర్మాణం



**జమ్మికుంట అక్టోబర్ 04 (ప్రజామంటలు):** ఇల్లందకుంట మండల కేంద్రంలోని నూతన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని 20 లక్షల నిధులతో కూడిన భవనాన్ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలో అభివృద్ధి ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని పేర్కొన్నారు, అలాగే బీరన్న గుడి కమిటీ హాల్ 15 లక్షలతో నిర్మాణం కోసం కురుమ సంఘ కులస్తులతో కలిసి భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్, సర్పంచ్ శ్రీలత సురేందర్ రెడ్డి ఎంపిటిసి ఫోరం అధ్యక్షుడు మోటపోతుల ఐలయ్య, దంసాని విజయకుమార్, దంసాని తిరుపతి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ కందాల కొమురెల్లి, పుట్ట రాజు, టి. మొగిలి, తెడ్ల ఓదెలు, దరుగుల రాకేష్, పలువురు సర్పంచులు ఎంపిటిసిలు పాల్గొన్నారు.

# ఎత్తిపోతల పథకాలకు రత్నాకర్ రావు పేరు పెట్టాలి

### జువ్వాడి 96వ జయంతి : ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

### రామ కిష్టయ్య సంగన భట్ల



**ధర్మపురి అక్టోబర్ 04 (ప్రజామంటలు):** సుదీర్ఘ రాజకీయ జీవితంలో దివంగత జువ్వాడి రత్నాకర్ రావు అనుక్షణం రైతుల సంక్షేమం కోసమే పాటు పడ్డారని, ఆ రైతు బాంధవుని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకునేలా ఉండేందుకు ధర్మపురి ప్రాంత గోదావరి నదీ తీర ఎత్తిపోతల పథకాలకు రత్నాకర్ రావు పేరు పెట్టాలని ఒకనాటి వైఎస్సార్ నేతృత్వంలోని జువ్వాడి మంత్రివర్గ సహచరులు, ప్రస్తుత ఎమ్మెల్సీ తాడిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. ధర్మపురి క్షేత్రంలో బుధ వారం మండల కాంగ్రెస్ ఆద్వర్యంలో నిర్వహించిన మాజీమంత్రి రత్నాకర్ రావు 96వ జయంతి వేడుకలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జీవన్ రెడ్డి మీడియా ప్రతినిధుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా రత్నాకర్ రావు అనగానే వ్యవసాయం, రైతులు, రైతు కార్మికులే నని, ఆయన నిరంతరం రైతుల అభివృద్ధి గురించే ఆలోచించే వారన్నారు. ఎలాంటి సాంకేతిక పరిజ్ఞానం లేకున్నా, గోదావరి నది నుండి నీటిని ఎత్తిపోతల పథకాల ద్వారా ఉపయోగించు కొన వచ్చునని యోచించి పథకాలు మంజూరు చేయించి నిరూపించారని కీర్తించారు. అభివృద్ధికి మారుపేరు రత్నాకర్ రావు అని, ఆయన హయాంలో జరిగిన అభివృద్ధి ఇందుకు తార్కాణమని అన్నారు. రత్నాకర్ రావు తో తనకు గల సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు. రత్నాకర్ రావు ఆలోచన విధానం ఆచరణలో పెట్టినప్పుడే ఆయనకు ఘన నివాళి అర్పించినట్లు అవుతుందన్నారు. రోల్లవాగు ప్రాజెక్టు ఆధునీకరణ పేరున 60కోట్ల అంచనాలతో ప్రారంభించి, నేడు 130 కోట్ల అంచనా వ్యయాన్ని పెంచారని, అయినా షట్టర్ల బిగింపుకు కూడా నోచుకోలేదన్నారు. మాజీ జెడ్పీ ఛైర్మన్, ప్రస్తుత జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, రత్నాకర్ రావు తనయులు లో నియోజక వర్గ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, ధర్మపురి దేవస్థాన మాజీ చైర్మన్ జువ్వాడి కృష్ణారావు, డీసీసీ సభ్యులు, ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంగన భట్ల దినేశ్, జగిత్యాల మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం, ధర్మపురి మాజీ ఎంపీపీ బెత్తపు లక్ష్మణ్, రామ్మోహన్ రావు, సంతోష్ రావు, నారాయణ రావు, సీనియర్ నేత కస్తూరి శ్రీనివాస్, తదితరులు పాల్గొని, రత్నాకర్ రావు కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# అప్ గ్రేడ్ పండిత పోస్టులు పండితులకే ఇవ్వాలి




**కోరుట్ల అక్టోబర్ 04 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ టీ. ఎస్. జిల్లా అధ్యక్షులు అల్లకట్టు సత్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం అందరికి పదోన్నతి లు కల్పిస్తున్నదని అప్గ్రేడ్ ఐన పండిత పోస్టులు పండితులకే ఇవ్వాలని, గత 30 సంవత్సరాల నుండి పండితులకు పదోన్నతి లు లేవని, ప్రస్తుతం గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయులుగా, ప్రభుత్వం పదోన్నతులు కల్పించారా అని గతం 25 సంవత్సరంల నుండి పండితులు అంతా హై స్కూల్ లలో ఎస్.జి.టీ. హెూదా తో పని చేస్తున్నారని, అన్ని హైస్కూల్స్ లో స్కూల్ అసిస్టెంట్ లు పని చేస్తే కేవలం భాష పండితులు మాత్రమే ఎస్.జి.టీ హెూదా తో పని చేస్తున్నారని పండిత పోస్టులు అప్గ్రేడ్ తో పాటు స్కూల్ అసిస్టెంట్ హెూదా కల్పించాలని, ప్రభుత్వం జీ. వో. లు తెచ్చిన అమలు కావడం లేదని ప్రభుత్వం చొరవ తీసుకొని పండితులకు, ప్రత్యేక ఆర్డినేన్స్ ద్వారా స్కూల్ అసిస్టెంట్ హెూదా, గౌరవం కల్పించాలని, ముఖ్యమంత్రి ప్రపంచ తెలుగు మహా సభ లో పండితులకు స్కూల్ అసిస్టెంట్ హెూదా కల్పిస్తామని ఇచ్చిన మాటను, నిలబెడుతారని పండితులకు న్యాయం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగందుల రాజేంద్ర ప్రసాద్, రాజా సాగర్ హరి ప్రసాద్ శర్మ నవీన్ వెంకటేశ్వర్లు, ప్రసాద్ మంజుల, శిరీష ముత్తన్న, లక్ష్మి శ్రీనివాస్ తదితర తెలుగు, హింది, ఉర్దూ భాష పండితులు పాల్గొన్నారు.

# తన రైతు బంధు డబ్బులు పేద విద్యార్థి చదువుకు

### విరాళం ఇచ్చిన పాడి ఉదయానందన్ రెడ్డి



**జమ్మికుంట అక్టోబర్ 04 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతులకు అందజేస్తున్నటి రైతుబంధు రూపాయలను పాడి ఉదయ్ నందన్ రెడ్డి గతంలో పేద విద్యార్థుల విద్య మరియు వారి ఉజ్వల భవిష్యత్తు నిమిత్తం తన రైతుబంధు డబ్బులను ఇస్తున్నారు. అందులో భాగంగా 4న జమ్మికుంట మండల కేంద్రానికి చెందిన ఎండి హర్ష భాను ప్రస్తుతం బీటెక్ సెకండియర్ చదువుతున్నది హర్షభాను తల్లిదండ్రులు పాడి ఉదయ్ నందన్ ని కలిసి తన బిడ్డ అయిన ఎండి. హర్ష భాను పై చదువుల కోసం తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులు అడ్డు రావడంతో తమ ఆర్థిక పరిస్థితులను వివరించిన వెంటనే స్పందించి తన సొంత రైతుబంధు డబ్బులు నుంచి హర్షభాను పై చదువుల కోసం (రూ.20,000) ఇరువై వేల రూపాయల ఆర్థిక సహాయం చేశారు.

# 9 నుంచి కేయూ విద్యార్థుల డిగ్రీ వార్షిక పరీక్షలు (సప్లమెంటరీ)

**హన్మకొండ అక్టోబర్ 04 (ప్రజామంటలు):** కాకతీయ విశ్వవిద్యాలయ బిఏ/ బి కాం /బి.ఎస్సీ విద్యార్థుల డిగ్రీ వార్షిక పరీక్షలు (సప్లమెంటరీ) 03. 2017 సంవత్సరం కంటే ముందు ఇయర్ వైజ్ స్కీం లో ఉన్న విద్యార్థులకు అక్టోబర్ 09 నుంచి ప్రారంభమై నవంబర్ 14 కు ముగింపు అవుతాయని, వీరికి సంబందించిన సప్లమెంటరీ ప్రయోగ పరీక్షలు నవంబర్ 15 వ తేది నుంచి నవంబర్ 21 వరకు, సప్లమెంటరీ అంతర్గత పరీక్షలు నవంబర్ 22 మరియు 23 తేదీల్లో జరుగుతాయని, మొత్తం విశ్వవిద్యాలయ పరిధిలో 14 పరీక్షా కేంద్రాల్లో ఈ పరీక్షలు జరుగుతాయని, వీటిలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 04, ఉమ్మడి వరంగల్ జిల్లాలో 06, ఉమ్మడి ఖమ్మం జిల్లా లో 04 ఉంటాయని, దీనికి సంబందించిన టైం టేబుల్ ను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిణి డాక్టర్ తిరుమలదేవి వెల్లడించారు. మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్ సైట్ లో చూడవచ్చని పేర్కొన్నారు.

# ఘనంగా రత్నాకర్ రావు జయంతి వేడుకలు



**ధర్మపురి అక్టోబర్ 04 (ప్రజామంటలు):** రైతు జన బాంధవుడు, సుదీర్ఘ రాజకీయ అనుభవ శాలి, కరీంనగర్ కాంగ్రెస్ వయో వృద్దులుగా సుపరిచితులు అయిన దివంగత జువ్వాడి రత్నాకర్ రావు 96వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ సొంత ఖర్చులతో స్వయంగా తయారు చేయించి నెలకొల్పిన, ధర్మపురి క్షేత్రంలో జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న కాంస్య విగ్రహాన్ని పూల మాలాకంకృత గావించారు. రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్ ముందుగా పూల మాల వేసి నివాళులర్పించారు. డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ సంగి సత్తమ్మ, వైస్ చైర్మన్ రామయ్య, మార్కెట్ చైర్మన్ రాజేశ్ కుమార్, రైతు కమిటీ మండల అధ్యక్షులు భీమయ్య, ప్రేమ్ చందర్ రావు, మనోహార్ రావు, ఎల్లా గౌడ్, కార్తీక్, ధర్మపురి దేవస్థానం మాజీ చైర్మన్ రాజేందర్, పట్టణ తెరాస అధ్యక్షుడు ఆకుల రాజేశ్, అలీమ్, షబ్బీర్, యూనస్, బాలరాజు, వేణు, గుండయ్య, సాయిని శ్రీనివాస్, సంగి రాజ శేఖర్, పాల్గొని నివాళులు అర్పించారు. రత్నాకర్ రావు ప్రజా సేవలను కొనియాడారు.

# సీసీ, డ్రైనేజ్, ఎస్సారెస్పీ కంచె అభివృద్ధి పనులు ప్రారంభం



**మెట్ పల్లి అక్టోబర్ 04 (ప్రజామంటలు):** మెట్ పల్లి లో పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో 10 కోట్ల రూపాయలతో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు పట్టణంలోని 26వ వార్డు సీసీ, డ్రైనేజ్ ఎస్సారెస్పీ కంచె అభివృద్ధి పనులు ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణ ప్రభుత్వంలో మన నియోజకవర్గ రెండు మున్సిపాలిటీలు ఉన్నాయని వాటి అభివృద్ధికి అత్యధిక నిధులు తేవడం జరిగిందని మొన్న కేటీఆర్ కేటాయించిన 10 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానావేణి సుజాత సత్య నారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, కౌన్సిలర్స్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్లలో ఘనంగా మాజీమంత్రి జువ్వాడి రత్నాకర్ రావు

### 96వ జయంతి వేడుకలు





**కోరుట్ల అక్టోబర్ 04 (ప్రజామంటలు):** కాంగ్రెస్ పార్టీ ధ్రువతార అభివృద్ధి ప్రదాత మాజీ మంత్రి స్వర్గీయ జువ్వాడి రత్నాకర్ రావు 96వ జయంతి వేడుకలు కోరుట్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం లో రత్నాకర్ రావు కుమారులు కోరుట్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణరావు జువ్వాడి చంద్రశేఖర్రావు లు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాటలాడుచు నియోజకవర్గం లో అభివృద్ధి ప్రదాత రత్నాకర్ రావు అని కోరుట్ల లో ప్రతిష్టత్మ కపశు వైద్య కళాశాల పాలిటెక్నిక్ కాలేజ్ ఐటి ఐ కాలేజ్ ఎంవిఐ కార్యాలయంలతో పాటు ఇల్లు లేని పేదల కోసం అర్బన్ కాలనీ మాదాపూర్ కాలనీ 5000 గృహాల నిర్మాణం చేశారని అన్నారు. సభలో పాల్గొన్న మరో కుమారుడు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతురత్నాకర్ రావు చేసిన అభివృద్ధి తప్ప ప్రస్తుత ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏఒక్కటీ కూడా లేదని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు రత్నాకర్ రావు చేసిన అభివృద్ధి సేవలు స్మరించుకున్నారు. అనంతరం రత్నాకరావు కుమారులు మధ్యాహ్నభోజనకార్మికులు ఆశ కార్యకర్తలకు ప్రజలకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, రైతు నాయకుడు శేరి నర్సారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ అధ్యక్షులు అందె మారుతీ, బాపూజీ జిల్లా కిసాన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోతు గంటి శంకర్ గౌడ్, మ్యాకల నర్సయ్య, ఎంబేరి సత్యనారాయణ, పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షులు అమరేందర్, పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నయీమ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, కొక్కుల వెంకటేష్, నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, మండల ఎస్సి సెల్ అధ్యక్షులు గంగా నర్సయ్య, ఖయూమ్ భాయ్, జిల్లా మైనారిటీ నాయకులు వసీం, కిసాన్ సెల్ మండలం అధ్యక్షులు చిన్న మెట్టుపల్లి నర్సయ్య, తుపాకుల బాజన్న, బన్న రాజేష్, ముజిబిత్, శంకర్, విజయ్, కోట గంగాధర్, చిట్యాల లక్ష్మీనారాయణ, గని, రియాజ్, జబ్బార్, నజ్జు, భారీ, వాసం అజయ్, వెంకటేష్ గౌడ్, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

# భగ్గుమంటున్న ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లు

### పట్టించుకోని బిఆర్ఎస్ ప్రభుత్వం

### మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి



**జనగామ అక్టోబర్ 04 (ప్రజామంటలు):** భగ్గుమంటున్న ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు అయిన పట్టించుకోని బిఆర్ఎస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా లేదని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అన్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ అన్నారు. అదిగో పిఆర్సి, ఇదిగో ఐఅర్ అంటూ ఊరించి, ఊరించీ కొండను తవ్వి ఎలుకను తీసినట్టు 5% ఐఅర్ ప్రకటించి చేతులు దులుపుకుందని అన్నారు. బి.ఆర్.ఎస్. సర్కారు దీంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు ఏకబిగిన భగ్గుమండున్నారన్నారు. గత జులై 21న రాష్ట్ర ఆర్థిక శాఖామాత్యులు తన్నీరు హరీష్ రావు కు పెన్షనర్ల సమస్యలు నివేదించి పెన్షనర్ల నాయమైన డిమాండ్లనూ తక్షణమే పరిష్కరించాలనీ విజ్ఞప్తి చేసినా, ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన రాకపోగా ఇదిగో ఐఅర్, అంటూ. 5% ఐఆర్తో ఏకంగా జిఒ లే విడుదల చేయడంతో యావత్ ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లు అగ్గిమీద గుగ్గిళమైనట్లు ఉందన్నారు. అవసరమైతే ఆందోళనలకూ సిద్ధమంటున్నారని, ఫ్రెండ్లీ ప్రభుత్వం ఎన్నికలకోడ్ రాకముందే సమస్యలు పరిష్కరిస్తూ ఉత్తర్వులివ్వాలనీ, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ తరుపున హెచ్చరిస్తున్నామన్నారు. కనీసం 15 శాతానికి తగ్గకుండా మధ్యంతర భృతి ప్రకటించాల్సిందేననీ, పెండింగ్ డిఎ లన్నీ ప్రకటించాలనీ, సీఎం కెసిఆర్ పెన్షనర్లకిచ్చిన హామీల ప్రకారం, ఎపి ప్రభుత్వం ఇచ్చినట్లు 398 స్పెషల్ టీచర్ల సర్వీసుకాలానికి నోషనల్ ఇంక్రిమెంట్లిస్తూ పెన్షన్ బెనిఫిట్స్ మంజూరు చేయాలనీ, ప్రభుత్వ ఖజానా నుండి పెన్షన్ పొందుతున్న విశ్వవిద్యాలయాలు, గ్రాంట్ ఇన్ ఎయిడ్ విద్యాసంస్థలు, మార్కెటింగ్ శాఖ, హైదరాబాద్ నగర పాలక సంస్థలో పనిచేసిన పెన్షనరలందరికీ అన్నీ కార్పొరేట్ ఆసుపత్రుల్లోనూ నగదు రహిత చికిత్సఅందించాలనీ, కమ్యుటేషన్విలువ చెల్లించే కాలాన్నీ 15 సంవత్సరాలనుండి 12 సంవత్సరాలకు కుదించాలనీ, "పెన్షనర్స్ భవన్" నిర్మించి, పెన్షనర్స్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలనీ, పెన్షనర్లక్కూడా తెలంగాణ ప్రోత్సాహక ఇంక్రిమెంట్ ఇవ్వాలనీ యావత్ పెన్షనర్లందరూ మనస్ఫూర్తిగా కోరుకుంటున్నారని, లేని పక్షంలో ఉద్యోగుల తరపున కాంగ్రెస్ పార్టీ ఉద్యమం ఉదృతం చేస్తామని ప్రతాపరెడ్డి తెలిపారు.

prajamantalau daily pages (05-10)_times of varha main (13-2).qxd 10/4/2023 10:30 PM Page 5



# మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర పోస్టర్ ఆవిష్కరణ



జగిత్యాల అక్టోబర్ 04 (ప్రజామంటలు): ఎస్సి వర్గీకరణపై నిర్ణయం తీసుకోకుండా మాదిగలకు అన్యాయం చేస్తున్న కేంద్ర బీజేపీ పాలకుల కళ్ళు తెరిపించేందుకే మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర చెప్పట్టడం జరిగిందని ఎంఎస్పీ జగిత్యాల జిల్లా కన్వీనర్ దూమాల గంగారాం అన్నారు. బుధవారం తహసిల్ చౌరస్తాలో మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర పోస్టర్ను గంగారాం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గంగారాం మాట్లాడుతూ ఈ నెల 7 న జోగులాంబ-గద్వాల జిల్లా అలంపూర్ నుంచి మాదిగల విశ్వరూప మహా పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. ఎస్సి వర్గీకరణ బిల్లు పెట్టి చట్టబద్ధత కల్పించాలనే డిమాండ్ తో పల్లెలను, పట్టణాలను ఏకం చేస్తామన్నారు. మందకృష్ణ మాదిగ సారథ్యంలో సాగె ఈ మాదిగల విశ్వరూప మహా పాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రములోని బిజెపి పాలకులు అర్థము చేసుకొని ఇచ్చిన మాటకు కట్టుబడి వర్గీకరణ చేసి బిజెపి తన చిత్తశుద్ధిని చాటుకోవాలని గంగారాం కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ సురుగు శ్రీనివాస్, మాదిగ సీనియర్ నాయకులు కట్ట భూమేశ్వర్, ఈరెల్లి శంకర్, గుడిసె రవి, ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ బలవంతులు, సురేష్, జగిత్యాల నియోజకవర్గం ఇంచార్జి బోనగిరి కిషన్, కో ఇన్చార్జ్ మీసాల సాయిలు, ఎంఎస్పి ధర్మపురి నియోజకవర్గ ఇన్చార్జ్ అరకిల సతీష్, ధర్మపురి ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ దీకొండ మహేందర్, మండలం ఇంచార్జ్ రవి, బుగ్గారం మండల ఇంచార్జ్ చిర్ర లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే విగ్రహ ఆవిష్కరణ



మెట్ పల్లి అక్టోబర్ 04 (ప్రజామంటలు): మెట్ పల్లి మున్సిపల్ వారి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే విగ్రహావిష్కరణ జరిగింది. జ్యోతిరావు పూలే విగ్రహ దాత మున్సిపల్ చైర్మన్ రానావేని సుజాత సత్యనారాయణ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు విగ్రహ ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... జ్యోతిరావు పూలే చేసిన త్యాగం వల్లనే ఈరోజు పేద మధ్యతరగతి కుటుంబాలకు బడుగు బలహీన వర్గాలకు విద్యారంగంలో విద్యలో ఫలాలు లభిస్తున్నాయని అదే విధంగా మున్సిపల్ చైర్మన్ రానవేని సుజాత సత్యనారాయణ సొంత డబ్బులతో విగ్రహం తయారు చేయడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానావేని సుజాత సత్యనారాయణ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, కౌన్సిలర్ను, కో ఆప్షన్స్, ముదిరాజ్ సంఘ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరల పంపిణీ చేసిన మంత్రి సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే సతీష్ కుమార్



హుస్నాబాద్ అక్టోబర్ 04 (ప్రజామంటలు): సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గిరిజన అభివృద్ధి శాఖ మంత్రి సత్యవతి రాథోడ్, హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని కేసిఆర్ పాలన స్వర్ణ యుగం లాంటిదని తెలంగాణలోని ప్రతి ఆడబిడ్డకు పుట్టింటి సారె లాగా బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని 500 కోట్ల బడ్జెట్ తో 90 లక్షల చీరలు పంపిణీకి సిద్ధంగా ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలోని నేతన్నలు బతుకమ్మ చీరలను నేసారని అన్నారు. రాష్ట్రంలో మహిళల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్ని సంక్షేమ పథకాలను మహిళల పేరు మీదనే ఇవ్వడమే అందుకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ పంచాయతీ ఆపరేటర్ల శాంతియుత సమ్మె '6వ రోజు'



జగిత్యాల అక్టోబర్ 04 (ప్రజామంటలు): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేటికీ 6 రోజులు నుండి జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ (ఈ పంచాయతీ) మరియు ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లు అందరు శాంతియుత సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించకపోవడం చాలా బాధాకరం అన్నారు. ఈ రోజు బతుకమ్మ ఆడుతూ నిరసన తెలియజేశారు. తెలంగాణ పంచాయతీ టెక్నికల్ వింగ్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి గాలి పెల్లి సాంబశివ (డిపియం) అన్నారు. మా డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని అన్నారు. 1. జిల్లా స్థాయిలో పని చేస్తున్న ప్రాజెక్ట్ మేనేజర్లకు పే స్కేల్ అమలుచేసి ఉద్యోగ భద్రత కల్పించాలి. 2. ఈ-పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్లకు జూనియర్ అసిస్టెంట్ పే స్కేల్ అమలు చేసి ప్రత్యేక గ్రాంట్ ద్వారా వేతనం చెల్లించాలి మరియు ఉద్యోగ భద్రత కల్పించాలి. 3. మహిళా ఉద్యోగులందరికి వేతనముతో కూడిన ప్రసూతి సెలవులు కల్పించాలి. 4. మా ఉద్యోగులందరికి ఆరోగ్య భీమా కల్పించి, మా యొక్క ఆరోగ్య భద్రతను కల్పించాలి. 5. మా ఉద్యోగులలో ఎవరైనా మరణిస్తే వారి కుటుంబంలో ఒకరికి కారుణ్య నియామకం క్రింద ఉద్యోగం కల్పించి, మా యొక్క కుటుంబాలను ఆదుకోవాలి. 6. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కల్పించే అన్నీ వసతులను మరియు సహకారములను మా ఉద్యోగులకు కూడా వర్తింప చేయాలి. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రెసిడెంట్ రమేష్ మరియు పి. సంతోష్, శ్రీధర్, రజిత, మంజుల, అర్చన తదితరులు పాల్గొన్నారు.

## డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలు అందజేత

### బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే, జెడ్పీ ఛైర్మన్



జగిత్యాల అక్టోబర్ 04 (ప్రజామంటలు): జగిత్యాల రూరల్ మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ఆడబిడ్డలకు 20 కోట్లతో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రొసీడింగ్స్ పత్రాలు అందజేసి, గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు బతుకమ్మ చీరలను పంపిణీ చేసి, విద్యార్థులకు క్రీడా పరికరాలను అందజేసి, గ్రామంలో 20 లక్షలతో నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనానికి 10 లక్షలతో డ్రైనేజీ నిర్మాణానికి, 8 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్ రమణ, జెడ్పీ చైర్మన్ దావ వసంత సురేష్, లైబ్రరీ ఛైర్మెన్ డా. చంద్రశేఖర్ గౌడ్. అంతకు ముందు గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్రప్రసాద్, సర్పంచ్ చెరుకు జాన్, ఎంపిటిసి సునీత లక్ష్మణ్, పిఏసిఎస్ చైర్మన్లు మహిపాల్ రెడ్డి, సందీప్ రావు, రైతుబంధు సమితి మండల కన్వీనర్ నక్కల రవీందర్ రెడ్డి, ఆత్మ ఛైర్మెన్ రాజీ రెడ్డి, ఎంపీడీవో రాజేశ్వరి, డిఈ మిలింద్, ఎంపిఓ రవిబాబు, గ్రామ శాఖ అధ్యక్షులు సత్తిరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ చిన్న గంగయ్య, ఏఈ రాజ మల్లయ్య, గ్రామ నాయకులు, మహిళలు యువకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై జగిత్యాల పట్టణ 28వ వార్డు బంజరు దొడ్డి కి చెందిన 30 మంది యువకులు కడమండ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, ఎమ్మెల్సీ ఎల్. రమణ, జెడ్పీ ఛైర్మెన్ దావ వసంత. పాల్గొన్న ముద్దం శ్రీను, రాము, ఎంపీటీసీ గిద్దే శంకర్, తదితరులు

## పద్మారావునగర్ లో బస్తీబాట



సికింద్రాబాద్ అక్టోబర్ 04 (ప్రజామంటలు): బస్తీ బాట కార్యక్రమంలో భాగంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశాల మేరకు బన్సీలాల్ పేట్ డివిజన్ పరిధిలో బుధవారం స్థానిక కార్పొరేటర్ కుర్మ హేమలత, పద్మారావునగర్ బీఆర్ఎస్ ఇంచార్జ్ గుర్రం పవన్ కుమార్ గౌడ్, బన్సీలాల్ పేట డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ ఎల్. వెంకటేశన్ రాజు లు పర్యటించారు. పద్మారావునగర్ లోని గాంధీ ఆసుపత్రి వెనుక ప్రాంతంలో స్థానికుల అభ్యర్థన మేరకు వీరు స్థానిక నాయకులతో కలిసి బస్తీ పర్యటన చేశారు. అక్కడి సమస్యలను కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన రహదారిపై అక్రమంగా గుర్తుతెలియని వాహనాలు పార్కింగ్ చేసి బాటసారులకు ఇబ్బందికి గురి చేస్తున్నారని నాలా ప్రాంతంలో మట్టి చెత్తాచెదారం నిండుకుపోయి డ్రైనేజీ లైన్ వ్యవస్థకు ఇబ్బందికరంగా మారిందని వర్షం కురిస్తే వరద నీరు మురుగు నీరు తో వాహనదారులకు అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. స్పందించిన కార్పొరేటర్, బీఆర్ఎస్ నాయకులు సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి సమస్యలను పరిష్కారిస్తామని హామినిచ్చారు. వారి వెంట జీహెచ్ఎమ్సీ ఎలక్ట్రిసిటీ, వాటర్ బోర్డు అధికారులు, సిబ్బంది, స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## అంత్యక్రియలకు సర్పంచ్ ఆర్థిక సహాయం



మెట్ పల్లి అక్టోబర్ 04 (ప్రజామంటలు): కోరుట్ల నియోజకవర్గం మెట్ పల్లి మండల్ బండలింగపూర్ గ్రామనికి అనుసంధానమైన ఎస్సీ కాలనీకి చెందిన జోగు వీరమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుతూ వారి యొక్క అంత్యక్రియల కోసం గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్ 5000/- రూపాయలు సహాయం చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మంగ శ్రీనివాస్, మాజీ వార్డు నెంబర్ జోగురాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ డైరెక్టర్ నాతి చంద్రయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఎర్ర హనుమంతు, ఎస్సీ సెల్ కాంగ్రెస్ నాయకుడు నోముల జగన్, ఆంగోత్ రమేష్, పాతులోత్ మోహన్, జోగు రమేష్ మహారాజ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు



ఇబ్రహీంపట్నం అక్టోబర్ 04 (ప్రజామంటలు): మండలంలోని కోమటికొండాపూర్ గ్రామంలోని నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మరియు కోరుట్ల నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డా. కల్వకుంట్ల సంజయ్. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జాజాలా భీమేశ్వరి, జడ్పీటీసీ రమేష్, వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, సర్పంచు కొప్పెల్ల శ్రీనివాస్, ఎంపీటీసీ అక్కినపల్లి జాలేష్ , ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు మరియు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేకంగా బిజెపి నిర్ణయాలు

## సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ : రానున్న 5 సంవత్సరాలు సంక్షేమానికే పెద్ద పీట

గొల్లపల్లి అక్టోబర్ 04 (ప్రజామంటలు): గొల్లపల్లి మండలం చిల్వాకోడూర్ కాంగ్రెస్ పార్టీ నుండి సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ షకీల్ షేక్ ఇస్మాయిల్ వద్ద లింగయ్య తోట మల్లయ్య వార్డు మెంబర్ సికినికాంత నాగయ్య గుంజపడుగు నుండి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పస్తం కనుకయ్య తో పాటు 130 మంది ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కొప్పుల చేస్తున్నటువంటి పలు అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై గ్రామ అభివృద్ధిని కాంక్షిస్తూ బీఆర్ఎస్ పార్టీలో గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్. అనంతరం గొల్లపల్లి మండలం 77 మంది 77,08,932 రూపాయల చెక్కులను లబ్దిదారులకు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... రానున్న ఎన్నికల్లో మరింత మెజార్టీ సాధించేందుకు దోహద పడుతుందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో ఆకర్షితులు అయి బీఆర్ ఎస్ లో చేరుతున్నారని రానున్న రోజుల్లో మూకుమ్మడిగా చేరికలు వలసల జోరు మరింత ఉధృతం అవుతుందని ఇది శుభపరిణామం అన్నారు. దేశంలో బిజెపి పార్టీ నిత్యావసర వస్తువుల ధరలు, పెద్ద నోట్ల రద్దు సంవత్సరానికి ఇండ్లు కట్టిస్తా అని చెప్పింది నిజం కాదా పార్లమెంటు సమావేశాల్లో బిజెపి అమిత్ షా రుణ మాఫీ పథకాలకు వ్యతిరేకించింది కాదా... 60 సంవత్సరాల పాలనలో కాంగ్రెస్ పార్టీ ఉంది కదా మరి ఈ కాంగ్రెస్ నేతలనకు అభివృద్ధి చేయడానికి చేతులు ఎందుకు రాలేదు. తెలంగాణ రాక ముందు 10 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో రాష్ట్రంలో ఉంది కాదా, కాని తెలంగాణ రాష్ట్ర ప్రజలను ఒక ఓటు బ్యాంకు మాత్రమే చూసారు తప్ప అభివృద్ధి గురించి ఎందుకు ఆలోచించలేదో ప్రజలే చెప్పాలి. తెలంగాణ ప్రభుత్వం మనసు ఉన్న ప్రభుత్వ, దేశానికి పాఠాలు నేర్పే ప్రభుత్వం కేసిఆర్ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టించ ప్రయత్నిస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం జనాభాలో సంగం మందికి పింఛన్లు ఇస్తున్న రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం రానున్న 5 సంవత్సరాలు సంక్షేమాకే పెద్ద పీట అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ నక్క శంకరయ్య, వైస్ ఎంపీపీ ఆవుల సత్యం జడ్పిటిసి గోస్కుల జలంధర్, ఏఎంసీ చైర్మన్ హనుమ్మండ్లు, ఫ్యాక్స్ చైర్మన్ డా. రాజు సుమన్ రావు, చందోలి సింగిల్ విండో చైర్మన్ గందే వేణుమాధవరావు, సర్పంచ్ కందుకూరి పద్మ, సర్పంచులు, ఎంపీటీసీలు, మండల అధికారులు నాయకులు పాల్గొన్నారు.





prajamantalau daily pages (05-10)_times of varha main (13-2).qxd 10/4/2023 10:30 PM Page 6



## ఫించన్ కార్డులు, బతుకమ్మ చీరల పంపిణీ



**మెట్ పల్లి అక్టోబర్ 04 (ప్రజామంటలు):** మెట్ పల్లి వెంకట్ రెడ్డి గార్డెన్ లో మెట్ పల్లి పురపాలక సంఘం వారి ఆధ్వర్యంలో పట్టణంలోని 26 వార్డుల పించన్దారులకు ఐడి కార్డులు మరియు దసరా పండుగ పురస్కరించుకొని తెలంగాణ బతుకమ్మ చీరలు పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ప్రారంభించారు. మరియు 11 మంది మైనారిటీ లబ్ధిదారులకు లక్ష రూపాయల రుణ సౌకర్యం చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో అత్యధిక నిధులు నియోజకవర్గానికి మంజూరయ్యాయని పించన్లు కూడా మన నియోజకవర్గంలోనే అత్యధికంగా మంజూరు అయ్యాయని నన్ను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన మీరు మరోసారి కుమారుడు కల్వకుంట్ల సంజయ్ ని గెలిపించాలని కేసీఆర్ పార్టీ టికెట్ ఇవ్వడం జరిగింది మీ ఆశీర్వచనాలతో మరోసారి నా కొడుకు మద్దతిచ్చి ఓటు వేసి గెలిపించాలని కోరారు మీకు ఏ సహకారం కావాలన్నా నా దగ్గరకు వచ్చినట్టే నా కుమారుడు కూడా ఆ విధంగా మీకు సహకరిస్తాడని నేను కూడా ఇక్కడే పుట్టిన ఇక్కడనే ఉన్న ఇప్పుడు కూడా ఇక్కడనే ఉంటా పదవి ఉన్నా లేకున్నా నేను మెట్ పల్లి ని వదిలిపెట్టేది లేదని మీ మధ్యలో ఉంటానని మీరు ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానావేని సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, కౌన్సిలర్లు, కోఆప్షన్స్ నాయకులు పాల్గొన్నారు.

## అమీనాబాద్ మజీద్ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల అక్టోబర్ 04 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ 11వ వార్డు అమీనాబాద్ లో డిఎంఎఫ్టీ నిధులు 5 లక్షలతో నిర్మించిన అమీనాబాద్ మజీద్ కమ్యూనిటీ హాల్ ను ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... జగిత్యాల పట్టణ గాంధీ నగర్ లో ప్రమాదాల నివారణకు 18 కోట్లతో బ్లాక్ స్పాట్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడం జరిగింది. గుట్ట రాజేశ్వర స్వామి ఆలయ వెళ్ళే రోడ్డు జమా మజీద్, ఉర్దూ ఘర్, ఖబరస్తాన్ లకు నిదులు మంజూరు. ప్రతి పక్షాలు అసత్య ఆరోపణలు చేస్తున్నారు అని అభివృద్ధి వారి కళ్ళకు కనబడుట లేదా అని ప్రశ్నించారు. రోడ్డు వెడల్పులో దుకాణాలు కోల్పోయిన వీధి దుకాణాల వ్యాపారుల సైతం షెడ్లు ఏర్పరచి అందిస్తున్నాం అన్నారు. మన బస్తీ మన బడి కార్యక్రమంలో భాగంగా పాఠశాలల అభివృద్ధి. మైనార్టీ జూనియర్ కళాశాల, గురుకుల పాఠశాల ఏర్పాటు చేశామని అన్నారు. అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బాలే లత శంకర్, పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి ఆనంద్ రావు,పట్టణ మైనార్టీ పార్టీ అధ్యక్షులు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్,అమీనా భాధ్ మజీద్ అధ్యక్షులు రహేమ్ భాయ్, సెంట్రల్ ముస్లిం కమిటీ ఉప అధ్యక్షులు ముకీం,పట్టణ పార్టీ ఉప అధ్యక్షులు తాజొద్దిన్, నాయకులు తయ్యాబ్ అలీ, అబ్దుల్లా, జాకీర్, అమీర్, గాయాసొద్దిన్, ఫుర్కాన్, పిన్ను, ఫరూక్, మసద్, సోహెల్, ప్రవీణ్ రావు, క్రాంతి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల పట్టణంలో విద్యుత్ అంతరాయం

**జగిత్యాల అక్టోబర్ 04 (ప్రజామంటలు):** తేదీ 05.10.2023 గురువారం ఉదయం 09.00 నుండీ సాయింత్రం 5:00 గంటల వరకు 33/11 కేవి హౌసింగ్ బోర్డు సబ్ స్టేషన్ వాణీ నగర్ ఫీడర్ పరిది లోని వాణి నగర్, తులసి నగర్, బీట్ బజార్, గీతా విద్యాలయం, నటరాజ్ చౌరస్తా, బసవ కూడలి, ఇస్లాంపూర్, నిజామాబాద్ రోడ్, పురాణిపేట్లో పిఎంఐ లైన్ మైంటేనన్స్ ద్రుష్ట్యా సరఫరా నిలిపి వేయబడును. కావునా అంతరయానికి వినియోగదారులు సహకరించగలరు అని ఏఏఈ ఎం.డి. రహీమ్ టౌన్-3 జగిత్యాల కోరారు.

# ప్రమోషన్లుతో కూడిన బదిలీలు చేపట్టాలి

### టిపిటియఫ్జి



**జనగామ అక్టోబర్ 04 (ప్రజామంటలు):** యస్.జి.టి, స్కూల్ అసిస్టెంట్స్ ఉపాధ్యాయులకు స్కూల్ అసిస్టెంట్లుగా, హెడ్ మాస్టర్లుగా పదోన్నతులు ఇవ్వకుండా ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం సరైనది కాదని తెలంగాణ పోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్ష , ప్రధాన కార్యదర్శులు. బి లక్ష్మయ్య, ఎన్ ఎన్ రాజు లు అన్నారు. వారు బచ్చన్నపెట్ మండలం లోని బచన్నపెట్, పోచన్నపెట్, కొన్నే, దబ్బాగుంటపల్లి, లింగంపల్లి, పడమటి కేశ్వపుర్ పాఠశాలలను సందర్శించి పాఠశాల, విద్యారంగ సమస్యలు సేకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా ప్రమోషన్లు ఇవ్వలేదు, సుమారు 25 సంవత్సరాలుగా పనిచేస్తు ప్రమోషన్ తీసుకోకుండానే ఉద్యోగంలో చేరిన కేటగిరి లోనే పదవీ విరమణ చేస్తున్న ఉపాధ్యాయులు అనేక మంది ఉన్నారని, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయుల, జోన్ 2 లోని 13 జిల్లాలలో స్కూల్ అసిస్టెంట్ల ప్రమోషన్లను నిలిపివేస్తూ, కేవలం బదిలీలు చేపట్టడం వలన హైస్కూల్ లో స్కూల్ అసిస్టెంట్ బదిలీలు జరిగి అనేక ఖాళీలు ఏర్పడి విద్యభోదన కుంటుపడుతుందన్నారు. అలాగే జోన్ 2 లో 700 పాఠశాలల్లో హెడ్ మాస్టర్లు లేక పర్యవేక్షణ సమస్య ఏర్పడుతుందని, అందువల్ల పదోన్నతులు ఇచ్చిన తరువాతనే బదిలీ షెడ్యూల్ నిర్వహించాలని, విద్యాశాఖ విడుదల చేసిన షెడ్యూల్ ను సవరించి పదోన్నతులతో పాటు బదిలీలు కలిపి ఓకే షెడ్యూల్ లో జరిగేటట్లు అదికారులు చర్యలు తీసుకోవా లని విజ్ఞప్తి చేశారు. జోన్ -2 లోని ప్రధానోపాద్యాయుల పదోన్నతుల విషయంలో తలెత్తిన సమస్యలను పరిష్కరించి పదోన్నతులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం అతి తక్కువ మధ్యంతర భృతి 5% ఉత్తర్వులు విడుదల చేసి ఉపాధ్యాయుల, ఉద్యోగుల, పెన్షనర్లను నిరాశ పరిచారని. వెంటనే ఆ ఉత్తర్వులను సరి చేసి 18% మధ్యంతర భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు అంకుషవలి, మండల బాధ్యులు సత్యవర్ధన్ రెడ్డీ, మల్లారెడ్డి, కృష్ణా మోహన్ పాల్గొన్నారు.

## ఆశా వర్కర్లకు ఆర్థిక భరోసా కల్పించాలి

### బీఎస్పీ జిల్లా మైనారిటీ కన్వీనర్ ఎండి. ముజాహిద్ డిమాండ్



**కోరుట్ల అక్టోబర్ 04 (ప్రజామంటలు):** బహుజన సమాజ్ పార్టీ కోరుట్ల పట్టణ అధ్యక్షుడు జగిత్యాల జిల్లా మైనార్టీ కన్వీనర్ మహమ్మద్ ముజాహిద్. ఆధ్వర్యంలో ఆశా వర్కర్లకు మద్దుతు తెలపడం. జరిగింది. ఆశా వర్కర్ల, వేతనాలు పెంచాలని ఆర్థికంగా కుటుంబపరంగా ప్రభుత్వం తరపున భరోసా కల్పించి. ప్రస్తుతం 9785 రూ?లుగా ఉన్న వేతనాన్ని 18 వేలరులుగా పెంచి ప్రమాదభీమా 5లక్షల రూ.లు ఇవ్వాలని బహుజన సమాజ్ పార్టీ తరపున డిమాండ్ చేయడం జరిగింది. అదే విధంగా జగిత్యాల జిల్లా మహిళా కన్వీనర్ న్యాయవాది జాగర్ల- రోజారాణి మాట్లాడుతూ.... తెలంగాణలో మహిళలకు గౌరవం లేదు. ఆడబిడ్డల లాంటి ఆశా వర్కర్లను. రోడ్డున పడేలా చేయడం ఎంతవరకు సమంజసం. వారి డిమాండ్లను తక్షణమే పరిష్కరించాలని లేని యెడలో బహుజన సమాజ్ పార్టీ తరుపున పెద్ద ఎత్తున ధర్నా చేపడతాం. ఈ కార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ ఉపాధ్యాక్షురాలు న్యాయవాది లోకిని. శ్రావణ్య దీప మాట్లాడుతూ మహిళలకు ఎటువంటి సమస్య వచ్చిన బహుజన సమాజ్ పార్టీ అండంగా ఉ ంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శనిగరపు ప్రశాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి బొల్లె, అక్షయ్, కండె రాజేష్, గంధం అన్వేష్, మారుపాక, మధు, దుంద్రు సాయిదీప్, మాట నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## మూడో రోజుకు చేరిన భాగవత సప్తాహ పారాయణం





**జగిత్యాల రూరల్ అక్టోబర్ 04 (ప్రజామంటలు):** తాటి పెల్లి సురభి గోశాలలో ప్రారంభమైన భాగవత సప్తాహ పారాయణం మూడో రోజుకు చేరింది. పారాయణం చేసే భక్తులు ఉదయం నుండి గోశాలకు, చేరుకొని తమ తమ గ్రంథాలను, నెత్తిపై పెట్టుకొని ప్రదక్షిణలు చేస్తూ, తమ స్థానాలకు చేరుకొని పారాయణం చేస్తున్నారు. నిర్వాహకులు ఊటూరి అశోక్ బాబు, రమాదేవి, దంపతులు భక్తులకు ప్రసాదాలు అందిస్తున్నారు. ఈనాటి కార్యక్రమంలో ఊటూరు అశోక్ బాబు, రమాదేవి, ఓంకార్ నాథ్, నవత, సామాజిక కార్యకర్త తౌటు రామచంద్రం, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## లిబరేషన్ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి పదవికి మాన్యపు బుజేందర్ రాజీనామా



**జనగామ అక్టోబర్ 04 (ప్రజామంటలు):** సిపిఐ ఎంఎల్ లెబరేషన్ పార్టీలో కొనసాగుతున్న మాన్యపు భుజందర్ జనగామ జిల్లా కార్యదర్శి పదవికి పార్టీకి రాజీనామా చేస్తున్నట్లుగా ప్రకటించారు. తను వ్యక్తిగత కారణాల వలన ఆరోగ్యరీత్యా రాజీనామాను చేస్తున్నానని లిబరేషన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శికి రాజీనామా లేఖను పంపించానని తెలిపారు. బుజెంధర్ సాహిత్య, కళారంగంలో కొనసాగుతానని తెలిపారు. తనకు లిబరేషన్ పార్టీకి ఇక నుండి ఎలాంటి సంబంధం లేదని బుజేందర్ పేర్కొన్నారు.

## పరామర్శించిన జగన్మోహన్ రెడ్డి



**తరిగొప్పుల అక్టోబరు 04 (ప్రజామంటలు):** ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి ఆదేశాల మేరకు పోతారం గ్రామంలో ఇటివల మృతి చెందిన బబ్బురు రమేష్ గౌడ్, వారి కుటుంబ సభ్యులు పరామర్శించి టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పింగిలి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి ఆర్థికసాయం అందజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఎండబట్ల అంజలి-వెంకటేశ్వర్లు, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు బైరగోని రాజు, గ్రామ రైతు కోర్డినేటర్ ఎండబట్ల కుమారస్వామి, మండల యూత్ అధ్యకుడు మల్యాల సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

### క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరాన్ని సందర్శించిన

## తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు



**కరుణాపురం అక్టోబర్ 04 (ప్రజామంటలు):** హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండలం కరుణాపురంలో నూతనంగా నిర్మించిన క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరాన్ని బుధవారం తెలంగాణ రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు సందర్శించారు. సోసైటీ ఆఫ్ క్రైస్ట్, క్రీస్తుజ్యోతి మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు రెవ. డాక్టర్ సంగాల పాల్సన్‌రాజ్ ఇటీవల అసియాలోనే అతిపెద్ద చర్చి నిర్మాణం చేశారు. ఈ మద్యకాలంలో సందర్శకుల తాకిడి పెరిగిపోయింది. చర్చి విశిష్టతను తెలుసుకున్న వకుళాభరణం కృష్ణమోహన్ రావు ప్రత్యక్షంగా వీక్షించి ఆనందం వ్యక్తం చేశారు. సోసైటీ జనరల్ సెక్రటరీ రెవ. డాక్టర్ జయప్రకాశ్ గోపు చర్చి యొక్క వివరాలు సవివరంగా వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ పాల్సన్‌రాజ్ కృషిని కృష్ణ మోహన్ రావు అభినందించారు.

## మంత్రి పర్యటన నేపథ్యంలో బీజేపీ నాయకుల అక్రమ అరెస్టు అప్రజాస్వామికం

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి

**హుస్నాబాద్ అక్టోబర్ 04 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర మంత్రి సత్యవతి రాథోడ్ పర్యటన నేపథ్యంలో బీజేపీ నిరసన తెలిపే కార్యక్రమాన్ని నిర్వహించకుండా బీజేపీ హుస్నాబాద్ పట్టణ, మండల, అక్కన్నపేట మండల నాయకులను ఉదయమే నుంచి ముందస్తు అక్రమ అరెస్టు చేసి, పోలీసు స్టేషన్ కు తరలించడం అరెస్టు అయిన బీజేపీ నాయకులను, అశా వర్కర్లను పరామర్శించి సంఘీభావం తెలిపిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి. బీజేపీ హుస్నాబాద్ నియోజకవర్గ నాయకురాలు కర్ణకంటి మంజుల రెడ్డి. అనంతరం జేఎస్ఆర్ మాట్లాడుతూ.... అశ కార్యకర్తలు తమ సమస్యల్ని పరిష్కరించడానికి బీజేపీ పార్టీ పక్షాన ఉద్యమిస్తామని తెలిపారు.



## 11 రోజులుగా సమ్మె చేస్తున్నా పట్టించుకోరా...?

# ఇదేమి సర్కారు...?

### స్టేట్ ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ నరసింహ

**సికింద్రాబాద్ అక్టోబర్ 04 (ప్రజామంటలు):** తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం గత 11 రోజులుగా వరసగా గాంధీ ఆసుపత్రి ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ నర్సులు సమ్మె చేస్తున్నా ప్రభుత్వం కనీసం పట్టించుకోకపోవడం దారుణమని స్టేట్ మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జనరల్ సెక్రటరీ ఎం. నరసింహ అన్నారు. గాంధీ ఆసుపత్రి మెయిన్ బిల్డింగ్ వద్ద దర్నా చేస్తున్న కాంట్రాక్ట్ నర్సులను పరామర్శించిన ఆయన వారికి సంఘీభావం తెలిపారు. గతంలో ఉన్న రూ 35 వేల జీతాన్ని రూ 25వేలకు తగ్గించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. తప్పుడు విధానాల ద్వారా జీతాలు తగ్గించడం ప్రభుత్వానికి తగదన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ నర్సులకు సంబందించిన పెండింగ్ లో ఉన్న మూడు నెలల జీతాలు వెంటనే చెల్లించాలని, ఉద్యోగాలను పర్మినెంట్ చేయాలని, కరోనా అలవెన్స్ లను వెంటనే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెకు దిగుతామని హెచ్చరించారు. ఆందోళనలో నర్సింగ్ సిబ్బంది బి. మేఘమాల, బి. ప్రమీల, బి. ఇందిర, జి. సబిత, లక్ష్మీ, సుందరమ్మ తదితరులు ఉన్నారు.



# గ్రామాల పురోభివృద్దే సీఎం కేసీఆర్ లక్ష్యం

**ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి**



హుజురాబాద్ అక్టోబర్ 04 (ప్రజామంటలు): గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే బంగారు తెలంగాణ సాధ్యమని భావించిన సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. 7 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన అంగన్వాడి భవనాన్ని, 10 లక్షలతో నిర్మించిన మన ఊరు మనబడి, ఎస్ జి ఎఫ్ 20 లక్షల రూపాయల నిధులతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని, గ్రంథాలయ భవనాన్ని ఆయన జెడ్పి చైర్పర్సన్ కనుమల్ల విజయతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామాల అభివృద్ధి కోసం సీఎం కేసీఆర్ కు చెప్పి నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎంపీపీ ఇరుమల రాణి, సర్పంచ్ కాసగోని నిరోషా, ఎంపీటీసీ సభ్యురాలు రావుల అనిత, ఎంఈఓ కేతిరి వెంక ట నరసింహారెడ్డి, మాజీ సర్పంచ్ తొగరు బిక్షపతి, అధికారులు నాయకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ముందు ఆశావర్కర్ల భిక్షాటన



జగిత్యాల అక్టోబర్ 04 (ప్రజామంటలు): పట్టణంలోని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవన్ లో ఆశా వర్కర్లు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ని కలిసి రాష్ట్ర ప్రభుత్వం వారిపై చిన్నచూపు చూస్తుందని వారి సామాన్య డిమాండ్లను కూడా నెరవేర్చడం లేదని అసలు వారి సమస్యను పట్టించుకోవడంలేదని ఆశా వర్కర్లమైన మాతో అన్ని రకాల పనులు చేయిస్తూ కనీసం మా డిమాండ్లను వినడం లేదని కనీస వేతనం కూడా మాకు లేదని వాపోయారు అన్ని రకాల సర్వేలు ఇతరత్రా పనులు ప్రభుత్వం మాతోనే చేయిస్తుందని కరోనా కష్టకాలంలో కుటుంబాలను విడిచి ఇంటింటికి తిరిగి సేవలందించామని అన్నారు రాష్ట్ర ప్రభుత్వం మాపై వ్యవహరిస్తున్న మొండి వైఖరికి నిరసనగా ఈరోజు బిక్షాటన చేస్తున్నామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముందు భిక్షాటన చేశారు ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి వారి సమస్యలను విని ప్రభుత్వం వారి సమస్యలను పరిష్కరించబడేలా చూస్తానని కానీ పక్షాన రేపు రానున్న ఎన్నికల మేనిఫెస్టోలో మీ సమస్యలను పొందుపరిచి రానున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి.

## ఎల్కతుర్తిలో అంగన్వాడీ టీచర్లను, ఆయాలను ముందస్తు అరెస్ట్



ఎల్కతుర్తి అక్టోబర్ 04 (ప్రజామంటలు):ఎల్కతుర్తి మండలంలోని అంగన్వాడి టీచర్లు, ఆయాలను ఉదయమే ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి అంగన్వాడీ టీచర్లను ఆయాలను ముందస్తు అరెస్టు చేసిన ఎల్కతుర్తి ఎస్ఐ. తెలంగాణ సిఐటిరయూ ఏఐటిలయూ ఏర్పాటు చేసిన ధర్నా సభ హైదరాబాద్ లో జరిగే ధర్నా నిర్వహించుటకు వెలుచున్న అంగన్వాడి టీచర్లు ఆయాల ను ఎల్క తుర్తి లో ముందస్తు అరెస్ట్ ఖండించిన సిఐటియూ ఏఐటిరయూ అంగన్వాడి టీచర్లు ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 8న చలో పరేడ్ గ్రౌండ్ లక్షలాది మందితో ముదిరాజ్ ఆత్మగౌరవ సభ




సికింద్రాబాద్ అక్టోబర్ 04 (ప్రజామంటలు): ఈనెల 8న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించతలపెట్టిన ముదిరాజ్ ల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని మన తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చెప్పరి శంకర్, పిలుపు నిచ్చారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ....గత దశాబ్దాల తరబడిగా ప్రభుత్వాల నిరాదరణకు గురి అవుతున్న లక్షలాది మంది ముదిరాజ్ లకు న్యాయం జరగాలంటే ఐక్య పోరాటం ఒక్కటే శరణ్యమన్నారు. ఈనెల 8న జరిగే సభకు రాష్ట్రంలోని ముదిరాజ్ లు తమ ఇండ్ల నుంచి కనీసం ఒక్కరు చొప్పున తప్పకుండా రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సభకు ముఖ్య అతిథులుగా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ బండ ప్రకాశ్, జగన్ మోహన్ ముదిరాజ్ లు హాజరవుతారన్నారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు దేవుడు సాంబన్న ముదిరాజ్, పొట్లకాయల వెంకటేశ్వర్, పిట్ల నాగేశ్, సంపత్ పాల్గొన్నారు.



ఎల్కతుర్తి మండలంలో ఆశా వర్కర్లు జీతభత్యాలు లేక దీనస్థితిలో రోడ్డుపై బిక్షాటన చేశారు. ప్రభుత్వం స్పందించి ఆశా వర్కర్ల డిమాండ్ నెరవేర్చాలని ఆశ వర్కర్లంతా కోరారు. ఇప్పటికైనా మా కోరికలు, మా డిమాండ్లు తీర్చని యెడల పెద్ద ఎత్తున ధర్నా చేస్తామని ఆవేదన వ్యక్తం చేశారు.



ప్రముఖ జ్యోతిష్య వాస్తు పండితులు జగిత్యాల జిల్లా కేంద్రంలోని శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రధాన అర్చకులు నంబి వేణుగోపాల ఆచార్య సోదరుడు విజ్ఞన్న (పార్థసారథి ) సోమవారం ఆకస్మికంగా మృతి చెందాడు. బుధవారం సాయంత్రం జిల్లా కేంద్రంలోని తాహసిల్ చౌరస్తా వద్ద ఆయన మిత్ర బృందం విజ్ఞన్న మృతికి సంతాపంగా కొవ్వొత్తులతో నివాళులర్పించి విజ్ఞన్నతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం

**పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్**



జగిత్యాల అక్టోబర్ 04 (ప్రజామంటలు): జగిత్యాల పట్టణ మోతే రోడ్డు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్. ఎమ్మెల్యే మాట్లాడుతూ....కేటీఆర్ సభను విజయవంతం చేసిన ప్రజా ప్రతినిదులు, నాయకులు, ప్రజలు అందరికీ ధన్యవాదాలు. అర్హులైన ఇల్లు రాని వారికి మళ్ళీ అవకాశం కల్పిస్తాం. 3722 డబల్ ఇండ్ల మంజూరు పత్రాలు ఇవ్వడం జరిగింది. 520 ఇండ్లకు నీటి సౌకర్యం సైతం ఇవ్వడం జరిగింది. మిగిలిన ఇండ్ల కు సౌకర్యాలు 30 రోజుల్లో పూర్తి చేస్తాం. వారం రోజుల్లో లబ్ధి దారులు కేటగిరీ 1 ప్రకారం ఆధార్,ప్రొసీడింగ్స్ పత్రాలు సమర్పించి కరెంట్ కనెక్షన్ తీసుకోవచ్చు. డబల్ బెడ్ రూం ఇండ్లు జగిత్యాల పట్టణానికి చారిత్రాత్మక ఘట్టం. జగిత్యాల పట్టణానికి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కి మంత్రి హామీ ఇవ్వడం పట్ల జగిత్యాల ప్రజల పక్షాన ధన్యవాదాలు. ఎస్ఎన్డిపి ప్రోగ్రాంలో భాగంగా డ్రైనేజీ సమస్యలకు శాశ్వత పరిష్కారం. రైతులకు ఇబ్బంది లేకుండా, నష్టం కలగకుండా మాస్టర్ ప్లాన్ అమలు చేస్తాం. మెగా రైస్ మిల్లులల్లో భాగంగా కేటీఆర్ ని కోరగానే జగిత్యాల కు మెగా రైస్ మిల్లు, కూల్ డ్రింక్ ఫ్యాక్టరీ మంజూరు కు హామీ ఇవ్వడం హర్షణీయం. అలాంటి వారికి అర్హులు అయ్యేవిడంగా మంత్రి ని కోరడం జరిగింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు చాంద్ పాషా, జుంబర్తి రాజ్ కుమార్, కూతురు రాజేష్, నాయకులు క్యాదాసు నాగయ్య, పురుషోత్తం రావు, రిజ్వాన్, మతిన్, ఆరుముల్ల పవన్, తదితరులు పాల్గొన్నారు.

## పత్తిలో అధిక దిగుబడులకై రైతులకు శిక్షణ



తరిగొప్పుల అక్టోబర్ 04 (ప్రజామంటలు): అధిక సాంద్రత పత్తి సాగు పద్దతి గూర్చి 15 సెంటీమీటర్లు పొడవు 90 సెంటీ మీటర్లు వెడల్పు విత్తనాలు నాటినచో అధికంగా దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. స్థానిక రైతు వేదిక వద్ద ఏరువాక కేంద్రం ఏర్పాటుచేసి యాదాద్రి భువనగిరి వారిచే రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ ఇవ్వడానికి వచ్చిన శాస్త్రవేత్తలు మాట్లాడు తూ పత్తి పంటలో యాజమాన్య పద్ధతులు, గులాబీ రంగు పురుగు ఉద్రితిని తగ్గించుకునే పద్ధతులు రైతులకు వివరించి గులాబీ రంగు పురుగు నుండి పంటను రక్షించికోవడానికి లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని రైతులకు లింగాకర్షణ బుట్టలు ఉచితంగా పంపిణి చేశారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మమత, అనిల్ కుమార్, రాంప్రసాద్, సర్పంచ్ లు దామెర ప్రభుదాస్, అమిరిశెట్టి వీరేందర్, ఏఈఓ లు జయశ్రీ, ప్రశాంత్, రేష్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రాజీనామా సమర్పించిన వల్బాపూర్ వార్డ్ మెంబర్లు

ఎల్కతుర్తి అక్టోబర్ 04 (ప్రజామంటలు): ఎల్కతుర్తి మండలంలోని వల్బాపూర్ గ్రామానికి చెందిన 9 మంది వార్డు మెంబర్లు సర్పంచి పలు అభివృద్ధి పనులకు అడ్డుపడుతున్నాడని గ్రామంలో ఏ పని చేయకుండా చూస్తున్నాడని ఎలాంటి అభివృద్ధి జరగనివ్వడం లేదని కోపగృతులైన వార్డ్ మెంబర్లతో సహా ఉపసర్పంచి ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి రాజీనామా సమర్పించడం జరిగినది. రాజీనామా చేసిన వార్డు మెంబర్లు: పి. రామారావు, పోతిరెడ్డి కోమల, ఇట్టవేణి రమాదేవి, ఉడుత రాకేష్, ఎర్రబెల్లి రజిత, అంబాల రంజిత్ కుమార్, అంబా ల పూర్ణచందర్, అంబాల సరిత, అంబాల మమత రాజీనామా సమర్పించారు. దీనిమీద పై అధికారుల స్పందన ఏమిటో చూడాలని వాడు మెంబర్లు కోరుచున్నారు.

## మల్యాల మండలం రాజారాం గ్రామంలో క్షుద్ర పూజల కలకలం



మల్యాల అక్టోబర్ 04 (ప్రజామంటలు): జగిత్యాల జిల్లా రాజారాం గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాల ఆవరణలో మందు బాటిల్, నిమ్మకాయలు, కొబ్బరికాయలతో క్షుద్రపూజలు చేయడముతో భయాందోళనతో గ్రామస్తులు గురవుతున్నారు. ఇదిలా ఉండగా పాఠశాల ఆవరణలో పూజలు చెయ్యడంతో విద్యార్థులు భయపడి పాఠశాల నుండి ఏడుస్తూ ఇంటికి వెళ్లారు. క్షుద్రపూజలపై పోలీసులకు గ్రామ సర్పంచు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమాచారం ఇచ్చారు.

## బన్సీలాల్ పేట కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా ఐత చిరంజీవి



సనత్ నగర్ అక్టోబర్ 04 (ప్రజా మంటలు): సనత్ నగర్ నియోజకవర్గం లోని బన్సీలాల్ పేట డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ గా న్యూ బోయిగూడ కు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఐత చిరంజీవి నియమితులయ్యారు. ఈమేరకు బుధవారం సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కమిటీ ప్రెసిడెంట్ ఎం. అనిల్ కుమార్ యాదవ్ చిరంజీవికి నియామక లేఖను అందచేశారు. ఈసందర్భంగా ఐత చిరంజీవి మాట్లాడుతూ.... తనపై విశ్వాసంతో డివిజన్ పార్టీ ప్రెసిడెంట్ బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. డివిజన్ లో పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. రాబోవు ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమన్నారు. డివిజన్ లోని పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నూతన ప్రెసిడెంట్ ఐత చిరంజీవికి శుభాకాంక్షలు తెలిపి, అభినందించారు.

## ప్రచార రథాన్ని ప్రారంభించిన మంత్రి తలసాని




సనత్ నగర్ అక్టోబర్ 04 (ప్రజామంటలు): పద్మారావు నగర్ బీ.ఆర్.ఎస్ పార్టీ ఇంచార్జి గుర్రం పవన్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని బుధవారం మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసం వద్ద మంత్రి జెండా ఊపి ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ రథం నేటి నుండి మూడు రోజులపాటు నియోజకవర్గంలో తిరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బన్సీలాల్ పేట డివిజన్ బీ.ఆర్.ఎస్ అధ్యక్షులు వెంకటేషన్ రాజు, బాలరాజ్ యాదవ్, కృష్ణ, అశోక్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచకప్ గ్లోబల్ అంబాసిడర్‌గా సచిన్ టెండూల్కర్



అహ్మదాబాద్‌లో అక్టోబర్ 5 నుంచి ప్రారంభమయ్యే వన్డే క్రికెట్ ప్రపంచ కప్ కోసం అంతర్జాతీయ క్రికెట్ మండలి ( మంగళవారం భారత దిగ్గజం సచిన్ టెండూల్కర్ ను ప్రపంచ అంబాసిడర్‌గా నియమించింది. దీని ప్రకారం, సచిన్ టెండూల్కర్ ఇప్పుడు ఐసీసీ ప్రపంచ కప్ ట్రోఫీని సెప్టెంబర్ 4, గురువారం ఇంగ్లండ్ వర్సెస్ న్యూజిలాండ్ మధ్య జరిగే మ్యాచ్‌కు ముందు మైదానానికి తీసుకరానున్నారు. దానితో ప్రపంచ కప్‌ను అధికారికంగా ప్రారంభిస్తారు. క్రికెట్ దేవుడు 1987లో బాల్ బాయ్‌గా అవతారమెత్తి.. వరుసగా 6 ప్రపంచ కప్ టోర్నమెంట్లలో దేశానికి ప్రాతినిధ్యం వహించారు. ఈ క్రమంలో ప్రపంచ కప్ ఎల్లప్పుడూ నా హృదయంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉందంటూ సచిన్ ప్రకటించారు. ఐసీసీ ప్రపంచకప్ 2011 నా కెరీర్‌లో మరిచిపోలేని ఓ అందమైన అనుభూతి అంటూ సచిన్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు. సచిన్ మాట్లాడుతూ, 'భారత్‌లో జరిగే ప్రపంచకప్ కోసం చాలా జట్లు సిద్ధమవుతున్నాయి.

ఈ జట్ల మధ్య గట్టి పోరు జరగనుంది. ఐసీసీ వన్డే ప్రపంచకప్ కోసం ఎదురుచూస్తున్నాను. ప్రపంచకప్ లాంటి పెద్ద టోర్నీలో ఆడటం యువ ఆటగాళ్లకు స్ఫూర్తినిస్తుంది. ఈ ప్రపంచకప్ యువతను ఆటకు చేరువయ్యేలా, దేశానికి ప్రాతినిధ్యం వహించేలా స్ఫూర్తినిస్తుంది' అని అన్నారు. ఇదిలా ఉంటే, క్రికెట్ ప్రపంచంలో అత్యంత విజయవంతమైన బ్యాట్స్‌మెన్‌గా సచిన్ నిలిచిన సంగతి తెలిసిందే. 19 ఏళ్ల వయసులో తొలి ప్రపంచకప్ ఆడిన సచిన్.. క్రికెట్ నుంచి రిటైర్‌మెంట్ తీసుకునే సమయం వరకు ఎన్నో ప్రపంచ రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. ప్రపంచకప్‌లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా సచిన్ టెండూల్కర్ రికార్డు సృష్టించాడు. ప్రపంచకప్‌లో 2000 పరుగులు చేసిన ఏకైక క్రికెటర్ సచిన్ టెండూల్కర్. అలాగే, ఒకే ప్రపంచకప్‌లో 663 పరుగులు చేసిన ప్రపంచ రికార్డు సచిన్ పేరిట ఉంది.

ప్రపంచకప్‌లో టీమిండియా: రోహిత్ శర్మ (కెప్టెన్), హార్దిక్ పాండ్యా (వైస్ కెప్టెన్), శుభమన్ గిల్, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్, కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా, శార్దూల్ ఠాకూర్, జస్ప్రీత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ షమీ, రవిచంద్రన్ అశ్విన్, ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com